ఈవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా నిర్వహణ



2లో...




కరీంనగర్ ప్రభాత వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 6, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


# రేషన్ డీలర్ల దందా



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద, బడుగు వర్గాల ప్రజలకు పట్టెడు అన్నం పెట్టాలన్న సంకల్పంతో ఆనాడు ఎన్టి రామారావు ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రవేశపెట్టింది. ఆ బియ్యానికి అయ్యే ఖర్చు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయి. పాలకులు రాజకీయ కోణంలో ఆలోచనలు చేసి, ఆ బియ్యాన్ని రూపాయికి కిలో బియ్యం చేశారు. కరోనా పుణ్యమా అని, ఆనాటి నుండి భారత ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం అందిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వ రేషన్ బియ్యం పక్కదారి పట్టి, ఇతర రాష్ట్రాలకు, తిరిగి రైస్ మిల్లులకు చేరుతున్నాయి.

**బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారు**

2 లో..

**మిల్లుల్లో రిసైక్లింగ్.. నిద్రమత్తులలో పౌరసరఫరాల శాఖ**

**నాయకులకు పట్టదు.. అధికారులకు గిట్టదు**

## చదువుకున్న వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది



**మంథని ప్రాంతానికి పరిశ్రమలు తీసుకవస్తా**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త: మంథని నియోజకవర్గంలోని పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాల్లో చదువుకుంటున్న వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని కొత్త పల్లి గ్రామశివారులో రూ. 3కోట్లతో నూతనంగా నిర్మించిన పాలిటెక్నిక్ విద్యార్థుల వసతీగృహాన్ని ఆయన ప్రారంభించారు. 2లో...

## పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు



2లో...

**ఏరులై పారుతున్న మద్యం**

**అధిక రేట్లతో మద్యం ప్రియుల జేబులు ఖాళీ**

**వీధిన పడుతున్న కుటుంబాలు**

**పత్తా లేని అధికారుల తనిఖీలు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త: తంగళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. బెల్ట్‌షాపు నిర్వహకులు నిబంధనలను తుంగలో తొక్కి, చట్ట విరుద్ధంగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ యధేచ్ఛగా జేబులు నింపుకుంటూ మద్యం అమ్మకాలు జరుపుతున్నారు.



**గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేకాధికారులు**

## పకడ్బందీగా నిర్వహించాలి

2లో...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేకాధికారులు పకడ్బందీగా నిర్వహిస్తూ ప్రజలకు అందే సేవలలో ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం విధులను ప్రత్యేకాధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

**దివికేగసిన మాజీ ఎమ్మెల్యే**

## బిరుదు రాజమల్లు



3లో...

- బీసీ ముద్దుబిడ్డగా ఉమ్మడి జిల్లాలో గుర్తింపు
- ప్రజల మనిషి బిరుదు ఇక లేరు
- శోక సంద్రంలో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వీరాభిమాని, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బిరుదు రాజమల్లు సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు.

# రేషన్ డీలర్ల దందా

మొదటి పేజి తరువాయి..

అక్కడ రిసైక్లింగ్ చేసి తిరిగి మళ్లీ ప్రభుత్వానికి ఎసికెల ద్వారా మిల్లర్లు అందజేస్తున్నారు. మరికొంత శాతం బియ్యం డైరీ ఫాంలకు కోళ్లఫాంలకు, పందుల పెంపకానికి, లిక్కర్ తయారీ కంపెనీలకు ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిపోతున్న ఈ జిల్లాలో అధికారులకు పట్టదు.. అధికారులకు గిట్టదు.. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో రేషన్ డీలర్లు నూటికి 90మందికి పైగానే రేషన్ షాపులకు వచ్చే లబ్దిదారులనుండి వేలిముద్రలు తీసుకుని, డబ్బులు తీసుకుని, ఆ కుటుంబంలో ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ఇవ్వవల్సిన రేషన్ డీలర్లు జిల్లాలో లబ్దిదారులకు కిలోకు 10రూపాయల చొప్పున డబ్బులు చేతిలో పెట్టి పంపిస్తున్నారు. అదే బియ్యాన్ని డీలర్లు బ్రోకర్లతో మిలాకత్ అయి , రైస్ మిల్లుల యాజమాన్యాలకు 16రూపాయలకు కిలో చొప్పున బియ్యం విక్రయిస్తున్నారు. ప్రభుత్వ పౌరసరఫరాల విధానం ప్రజల్లో అభాసుపాలవుతుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1947 రేషన్ షాపులు ఉండగా, ఈ రేషన్ షాపుల పరిధిలో 9లక్షల 80వేల 261 ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. ఈ కార్డులలో 28లక్షల 24వేల 897 మంది లబ్దిపొందుతున్నారు. ప్రతినెల పౌరసరఫరాల శాఖ నుండి జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల నుండి 16,949.38 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయవల్సి ఉంది. జిల్లాలోని కొంత మంది డీలర్లు ఈ ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని పెద్ద వ్యాపార సామ్రాజ్యంగా కొనసాగిస్తున్నారు. హుజురాబాద్, జమ్మికుంట, సుల్తానాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల ప్రాంతాల రేషన్ బియ్యాన్ని సేకరిస్తూ, కొన్ని రైస్ మిల్లుల యాజమాన్యాలు రిసైక్లింగ్ చూసి, అధికారుల అండదండలతో తిరిగి ప్రభుత్వానికి ఎసికెల కింద గోదాంలలో నిల్వ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న నిఘా కరువైంది. అప్పుడప్పుడు అడపదడప టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు దాడులు చేసి కంటుతుడుపు చర్యలుగా 6(ఎ) కింద కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. తాత్కాలికంగా మిల్లులు సీజ్ చేసి, నెలరోజులు గడవకముందే అధికారులకు ముట్టవల్సిన ముడుపులు ముట్టడంతో తిరిగి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మిగిలిపోతున్నది. ఈ రేషన్ బియ్యం దందా చేసే మిల్లర్లకు, బ్రోకర్లకు నాయకులు, అధికారుల



అండదండలు ఉన్నాయని ప్రజలు కోడైకూస్తున్నారు. గ్రామాలలో సేకరించిన రేషన్ బియ్యం.. గ్రామాలలో పేద ప్రజల నుండి సేకరిస్తున్న రేషన్ బియ్యాన్ని 10రూపాయలకు కిలో బియ్యం చొప్పున దళారులకు అమ్ముతున్నారు. ఆ బియ్యాన్ని పోగు చేస్తున్న దళారులు పెద్ద పెద్ద పౌల్ట్రీ ఫాంలకు బియ్యాన్ని నూకలుగా చేసి కోళ్ల దాన కింద సరఫరా చేస్తున్నారు. మరికొందరు రేషన్ బియ్యాన్ని గ్రామాలలో పోగు చేసి డైరీ ఫాంలలో గేదెలకు (బర్రెలకు) నానపెట్టి ఆహారంగా అందజేస్తున్నారు. మరికొన్ని చోట్ల పందుల పెంపకంలో రేషన్ బియ్యాన్ని విరివిరిగా వినియోగిస్తున్నారు. పెద్ద పెద్ద దళారులు బియ్యాన్ని 2-3 లారీలు తయారయ్యేవరకు నిల్వ చేసి, ఆ బియ్యాన్ని లిక్కర్ కంపెనీలలో కెమికల్స్‌లలో పులియపెట్టడానికి రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. జిల్లాలో పేదల కోసం పాలక ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి, మిల్లర్లకు సిఎంఆర్ ద్వారా ధాన్యం ఇచ్చి, బియ్యాన్ని సేకరించి, పేదలకు అందిస్తున్న ఈ సర్కార్ బువ్వ.. గరిబోళ్ల నోటికి దక్కకుండా రేషన్ డీలర్ల సహకారంతో అక్రమార్కుల చేతికి బియ్యం చేరడంతో, ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజల ముందు అబాసుపాలవుతుంది. ఇప్పటికైన కొత్త ప్రభుత్వం ఆకలి అయిన వాడికి ఆ బువ్వ అందించాలి.. అక్రమార్కులను అరికట్టి ప్రభుత్వ ఆదాయానికి పడుతున్న గండిని నిలవరించుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

## చదువుకున్న వారందరికి కాంగ్రెస్ ప్రభుత్వం

# ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది





మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని విద్యార్థుల కోసం ఇక్కడ పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలు ఉండాలనే సంకల్పంతో అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాటారంలో పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలను ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. ఇక్కడి కళాశాలల్లో నూతన విద్యాకోర్సులను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. కాటారం ప్రాంతంలో రాబోయే రోజుల్లో నూతన పరిశ్రమలను ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో బోయింగ్ ఇంటర్నేషనల్‌వారి సహకారంతో ఇక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాక్రమాలు చేస్తామన్నారు. దీని ద్వారా ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. తన పరిధిలో ఉన్న ఐటీ, పరిశ్రమల శాఖ ద్వారా మంథని నియోజకవర్గమునకు అనేక రకాలుగా పరిశ్రమలను నెలకొల్పటానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేకాధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి..

సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేకాధికారులతో గ్రామ పంచాయతీ విధులు, నూతన పంచాయతీరాజ్ చట్టం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినందున మళ్లీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేకాధికారులతో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రామాలలో మంచి పరిపాలన అందించే అవకాశం మనకు లభించిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రతి మనిషికి 100 లీటర్ల చొప్పున రోజూ నీటి సరఫరా చేయాల్సి ఉంటుందని, నీటి సరఫరా సమయంలో ఉన్న ఇబ్బందులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా పరిషత్ సిఈవో శ్రీనివాస్, డిఆర్‌డిఓ శ్రీధర్, ఆర్‌డబ్ల్యూఎస్, పిఆర్, మిషన్ భగీరథ అధికారులు, ట్రైనర్లు డిటిఎం





సురేందర్, డిఎల్‌పిఓ రాంబాబు, ఎస్‌బిఎం రాఘవవులు, డిపిఎం రజాక్, జిపి ప్రత్యేకాధికారులు తదితరులుటున్నారు.

# ఈవిఎం యంత్రాల మొదటి స్థాయి

# తనిఖీ పారదర్శకంగా నిర్వహణ

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ఎల్‌సి) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ఈవిఎం గోడౌన్‌లో ఈవిఎం మెషిన్ల లెవెల్ చెకింగ్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లోకసభ 2024 సాధారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లీ సూచనలు మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 2172 బియులు, 1781 సియూలు, 2124 వివి పాట్‌లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, ఇంచార్జి డిఆర్ఓ పవన్ కుమార్, తహసీల్దార్ రమేష్, సూపరింటెండెంట్ చరణ్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి తిరుమల్ రెడ్డి, ఎంఐఎం అమీన్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాదపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు

మొదటి పేజి తరువాయి..

పల్లెల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్‌షాపులు తెల్లవారింది మొదలు అర్ధరాత్రి వరకు ట్రైమెంతయిన మద్యం అందుబాటులో ఉంటూ అనే తరహాలో దందా సాగుతుంది. మండలంలోని 29 గ్రామాలు ఉండగా, ప్రతి గ్రామంలో రెండు నుంచి మూడు షాపులు వెలిసి విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు కొనసాగుతున్నట్లు సమాచారం. పగలు, రాత్రి అని తేడా లేకుండా బెల్ట్‌షాపు నిర్వహకులు మండల పరిధిలో ఉన్న వైన్స్‌ల ద్వారా మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. బెల్ట్‌షాపుల్లో మద్యం అమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. కొత్తగా ఏర్పాటు అయిన బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపాలనే లక్ష్యంతో ఆదేశాలు జారీ చేసిన బెల్ట్‌షాపు నిర్వహకులు మాత్రం బెల్ట్‌షాపులు మూసివేయకుండా ఇళ్ల మధ్యలో స్థానికంగా పక్కన ఉన్న ఇండ్లలోనే మద్యాన్ని దాచి అవసరమైన వారికి ఒక్కొక్కటిగా తీసుకు వచ్చి అమ్ముతున్నారు. పలు గ్రామాల్లో కిరాణా షాపుల్లో ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులతోపాటు కిరాణా షాపు ముసుగులో మద్యం సీసాలు అమ్ముతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం దొరకడంతో వినియోగదారులు మద్యానికి బానిసా జేబులను గుల్ల చేసుకొని అనారోగ్య సమస్యల బారీన పడుతూ మంచం పడుతున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిసా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. చిన్న వయస్సులో మద్యం సేవిస్తూ మత్తుకు బానిసై తల్లిదండ్రులకు భారంగా మారి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గ్రామాల్లో రోజు రోజుకు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్న సంబంధిత అధికారులు ఇటు వైపు తొంగి చూడటం లేదని, చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకొని మద్యం మహమ్మారిని అరికట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.



# దివికెగసిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు

**- బిసి ముద్దుబిడ్డగా ఉమ్మడి జిల్లాలో గుర్తింపు**
**- ప్రజల మనిషి బిరుదు ఇక లేరు**
**- శోక సంద్రంలో పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలు**





**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వీరాభిమాని, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బిరుదు రాజమల్లు సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొంది తన స్వగృహంలో బిరుదు రాజమల్లు మృతి చెందారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిసి ముద్దు బిడ్డగా బిరుదు గుర్తింపు పొందారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ నేనున్నా తమ్మి అంటూ భరోసా ఇస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన బిరుదు ఇకలేరు అన్న వార్తను నియోజక వర్గ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. బిరుదు రాజమల్లు మరణ వార్త విని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖులు, వ్యాపారులు, సుల్తానాబాద్‌లోని తన స్వగృహానికి చేరుకొని బిరుదు రాజమల్లుకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. సుల్తానాబాద్ గ్రామ పంచాయతీలో 1979లో కారోబార్‌గా జీవన ప్రస్థానం సాగించి, ఇదే క్రమంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ప్రారంభించారు. 1981లో సుల్తానాబాద్ సర్పంచ్‌గా ఎన్నిక కాగా, సుల్తానాబాద్ కెడిసిసిబి బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ టికెట్ సంజయ్ విచార మంచుకు కేటాయించడంతో 1983లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేసి, ఓడిపోగా, 1989 తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా, ఎమ్మెల్యేగా బిసి నినాదంతో భారీ మెజారిటీతో అత్యధికంగా 45వేల మెజారిటీతో ఎన్నికై ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రికార్డు సృష్టించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. 2004లో ఎమ్మెల్యేగా రైతు నాగలి గుర్తుపై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం బిరుదు రాజమల్లు కోడలు బిరుదు సమతా కృష్ణ సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌గా ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పెద్దపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గెలుపు కోసం బిరుదు రాజమల్లు ఎంతో కృషి చేశారు. బిరుదు రాజమల్లు అనేక మంది కార్యకర్తలను చేరదీసి వారిని నాయకులుగా తయారు చేసి, తీర్చిదిద్ది జడ్పిటిసిలుగా, ఎంపిపిలుగా, మార్కెట్ కమిటీ చైర్మన్లుగా, సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా గెలుపొందడానికి వారికి అవకాశం ఇచ్చి వారిని ప్రోత్సహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో, పెద్దపల్లి నియోజక వర్గంలో బిరుదు రాజమల్లుకు ఎంతో మంది అభిమానులు, శిష్యులు ఉన్నారు. బిరుదు రాజమల్లు పార్థివ దేహానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చి నివాళులు అర్పించారు. మంగళవారం ఉదయం బిరుదు అంత్యక్రియలు సుల్తానాబాద్‌లో జరగనున్నాయి.

# సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి : ఏసిపి జీవన్ రెడ్డి



**వీణవంక, ప్రభాత వార్త:** సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు వివిధ రకాలుగా మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం వీణవంక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు అండ్రాయిడ్ ఫోన్ లకు నకిలి అకౌంట్ నంబర్, మేసేజ్‌లు, లింకులు, బిట్ కాయిన్స్ పేరిట ప్రజలను మొదటిసారి నమ్మించి అత్యాశపరిచి తద్వారా అకౌంట్లలోని లక్షల డబ్బులను కొల్లగొట్టేస్తున్నారని అందులో భాగంగా మండలంలోని ఐలాబాద్ గ్రామానికి చెందిన బిట్స్ కాయిన్స్ ఆటలో పంపిన సొమ్ముకు సైబర్ నేరగాళ్ళు ఇచ్చిన మాట ప్రకారం రాకపోవడంతో మోసం జరిగిందని గ్రహించి వెంటనే 1930 కి కాల్ చేయడం మూడు లక్షలు ఫ్రీజ్ చేయగా మోసంలో మరో మూడు లక్షల పై చిలుకు పోగొట్టుకున్నారని వివరించారు. అదే విధంగా మండలంలో ఘన్ముకుల గ్రామానికి చెందిన ఓ యువకునికి సైబర్ నేరగాళ్ళు ఉద్యోగం ఇప్పిస్తానని ఆన్‌లైన్ చాటింగ్ ద్వారా సుమారు లక్ష ఏడు వేలు మోసపోయాయని బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ బి. వంశీ కృష్ణ తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకున్న గ్రామీణ వైద్యులు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన మాగంటి శ్రీనివాస్ అనే ఆర్ఎంపి వైద్యుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. తోటి గ్రామీణ వైద్యుడు ఆకస్మాత్తుగా మృతి చెందగా మృతుని కుటుంబానికి జమ్మికుంట గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మృతుని భార్య వనిత కు రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పైడిపల్లి భీమన్న మాట్లాడుతూ.... ఆర్ఎంపి వైద్యుడు శ్రీనివాస్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, మృతుని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని కోరారు. తమ వంతుగా ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులు, ఆర్ఎంపి వైద్యులు వేముల అశోక్, ఎండి. సలీం పాషా, పర్లపల్లి బిక్షపతి, దీటి భీమన్న, హరి, సదానందం, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన బత్తుల రాజు గత 20 రోజుల క్రితం మృతి చెందాడు. ఆ నిరుపేద కుటుంబానికి దాతల సహకారంతో 1.60వేల రూపాయలు సేకరించి, ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. విరాళాలు సేకరించడంలో భాగస్వామ్యులయిన వారికి, దాతలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



**రుదంగ్రి ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన సుద్దాల భూమయ్య అనే వ్యక్తి ఆరోగ్యం బాగా లేకపోవడంతో కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టులో ఉంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం భూమయ్య కూతురు ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి తలుపులు తీసి ఉండడాన్ని చూసి దొంగలు పడ్డారని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ అశోక్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించి ఆధారాలు సేకరిస్తున్నారు. సుద్దాల భూమయ్య కుటుంబ సభ్యులు వచ్చిన తరువాత చోరీ పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

# అదుపు తప్పి బోల్తా పడ్డ కారు

**- తప్పిన ప్రమాదం**



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివారులో హన్మాజీపేటకు వెళ్లే రహదారిలో షిఫ్ట్ డిజైర్ టిఎస్ 16 ఇవి 7776 అనే కారు సోమవారం అదుపు తప్పి చెట్టును ఢీకొని కారు బోల్తా పడింది. ఇందులో డ్రైవర్ సంజీవ్‌తోపాటు మరో నలుగురు వ్యక్తులు ఉన్నారు. నిజామబాద్ జిల్లా ధర్పల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన కుటుంబం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి కారులో వెళ్తుండగా, కారు టైర్ పంచర్ కావడంతో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టుకు ఢీకొంది. దీంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. మిగతా వారు ప్రమాదం నుంచి సురక్షితంగా బయట పడ్డారు. గ్రామస్తుల సహాయంతో బోల్తా పడ్డ కారును బయటకు తీశారు. గాయపడ్డ వారిని వేములవాడ ఆసుపత్రికి తరలించారు. వాహనం అతి వేగంగా ఉండటంతోనే ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.

# గీతా కార్మికుడి కుటుంబానికి 25వేల ఆర్థిక సాయం

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చీకట్ల బుచ్చయ్య ఇటీవల తాటిచెట్టుపై నుండి పడి మృతి చెందాడు. గీతా కార్మికుడు చీకట్ల బుచ్చయ్య కుటుంబానికి బీసీ కార్పొరేషన్ ద్వారా 25వేల రూపాయల ఆర్థిక సాయం చెక్కును బిసి కార్పొరేషన్ అధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు జేరిపోతుల శ్రీనివాస్, కమలాపూర్ మండల గీతా కార్మిక సంఘం అధ్యక్షులు మార్క అశోక్ గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

ప్రభుత్వం మారిన విద్యార్థులపై ఆరచకాలు ఆగడం లేదని ఏబీవీపీ నగర కార్యదర్శి మాడవేని సునీల్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్



కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కాలేజీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరిలో పదో తరగతి విద్యార్థుల మృతిపై అనే అనుమానాలు కలుగుతున్నాయని, విద్యార్థుల వసతి గృహంలోని ఆటో డ్రైవర్లు ఎలా ప్రశ్నిస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లను వార్డెన్ వసతి గృహాల్లో అనుమతించరని, పదే పదే ఫిర్యాదు చేసిన వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రి లేడని, ప్రభుత్వానికి విద్యావ్యవస్థపై ఎంత చిత్తశుద్ధి అర్థం అవుతుందన్నారు. రోడ్ మీద ఫుడ్ స్టాల్ తొలగిస్తే వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థులు మరణిస్తే స్పందన లేదన్నారు. ఈ ఘటనను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తున్నామని, మరణించిన విద్యార్థులకు కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని, ప్రభుత్వం ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఏబీవీపీ తరుపున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి మాసం వినయ్, రాఘవేంద్ర, మణి, గంగసాగర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవస్వామి ఆలయ అధ్యక్షులుగా నరేష్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం మహాదేవస్వామి ఆలయ కమిటీ నూతనంగా ఎన్నిక కాగా, సోమవారం కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ అధ్యక్షులుగా పిట్టల నరేష్, ఉపాధ్యక్షులుగా పాలెపు




పెద్దరాజం, పిట్టల లింగం, బోయిని రవీందర్, ప్రధాన కార్యదర్శి గెల్లె శ్రీనివాస్‌లతో పాటూ కమిటీ సభ్యులు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి తనవంతు కృషి చేస్తానని, ధర్మాన్ని రక్షించుటకు సనాతన మార్గంలో లోక కళ్యాణార్థం కోసం పూజలు, హోమాలు చేయాలని ఆయన అన్నారు. దేవాదాయ సలహాదారులుగా డాక్టర్ వేముల ప్రభాకర్, మంచాల జగన్, బండి మహదేవ్, రాచమడుగు శ్రీనివాస్, ఆకుల మల్లికార్జున్, జుంబర్తి రమేష్ నియమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనీల్, గడ్డం మధు, భూమారెడ్డి, బెజ్జారపు రాజు, యాటం అరుణ్, గట్ల నరేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్ నేతలు

### ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే సొంత పనులకు మున్సిపల్ సిబ్బంది

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తమ వ్యక్తిగత అవసరాలు ఇంట్లో పనుల కోసం కోరుట్ల మున్సిపాలిటీలోని సిబ్బందిని గత పది సంవత్సరాలుగా సొంత పనుల కోసం ఉపయోగించుకుంటున్నారని, దీన్ని నిరసిస్తూ సోమవారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ



సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఇళ్లలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ సిబ్బందిని వెంటనే విధుల్లో నుండి తొలగించాలని సంబంధిత ఉద్యోగులకు ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించిన కోటి 8లక్షల రూపాయలను రికవరీ చేయాలని కోరుతూ కమీషనర్ వినతిపత్రం సమర్పించామన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ విచారణ చేపట్టి బాధితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు నయీం, సంగ లింగం, శీలం వేణుగోపాల్, ఆడెపు మధు, ఎంబేరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, పసుల కృష్ణప్రసాద్, ముల్క ప్రసాద్, భూమయ్య, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్పీ జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మణ్

కోరుట్ల, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా ఇంచార్జీ గంధమల్ల నాగభూషణం అధ్యక్షతన ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్‌పల్లి లక్ష్మణ్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు దూమల గంగరాజం, మాదిగ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా బెజ్జంకి సతీష్, కాశవత్తుల లక్ష్మీరాజం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అరికిల్ల సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, ముల్కల శ్రీనివాస్, దయ్యాల హనుమంతు, జిల్లా కార్యదర్శిగా బాలె అంజన్న, సహాయ కార్యదర్శి మీసాల సాయిలు ఎన్నికయ్యారు.




# కట్లకుంటలో ప్రత్యేక పశువైద్య శిబిరం

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కట్లకుంట గ్రామంలో సోమవారం కోరుట్ల పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం కింద పశువైద్య కళాశాల



విద్యార్థులతో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 40మంది పశువులకు గర్భదారణ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసి, 256పశువులకు జనరల్ చికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొరుమల్ల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ తిరుపతిగౌడ్, కట్లకుంట్ల జూనియర్ వెటర్నరీ అధికారి ఎం.శ్రీనివాస్‌బాబు, ప్రొఫెసర్ డాక్టర్ సక్రం, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అంబిక, డాక్టర్లు అనిల్‌కుమార్, రవికుమార్, ప్రియాంక, పరశురాం, రమ్య, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ కందుకూరి పూర్ణచందర్, రాజేష్, జూనియర్ వెటర్నరీ అధికారులు ఆనంద్, రాజ్‌కుమార్, సురేఖ, మురళి, వెటర్నరీ అసిస్టెంట్లు గరిగంటి రవి, భరత్, లచ్చయ్య, కోరుట్ల పశువైద్య కళాశాల విద్యార్థులు, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో కోరుట్ల విద్యార్థులు ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

జాతీయ స్థాయి ఇండో -నేపాల్ కరాటే పోటీల్లో ఒకినావా స్కూల్ ఆఫ్



కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు 13పతకాలు సాధించారు. ఈ నెల 3, 4వ తేదిన కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో గోజు-ర్యు కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండో-నేపాల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్- 2024, జాతీయ కరాటే పోటీల్లో కోరుట్లకు చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు సీనియర్, జూనియర్ కటా కుమ్మితే విభాగంలో నేపాల్, జార్ఖండ్, ఉత్తర్‌ఖండ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రలతో రసవత్తరంగా పోటీ పడి 13 పతకాలు సాధించారని కోచ్ అల్లె రమేష్ తెలిపారు. కోరుట్ల కరాటే విద్యార్థులు జాతీయ కరాటే పోటీల్లో కటా కుమ్మితే విభాగంలో సత్తా చూపారు. గాజెంగి కిశోర్ 2వెండి, మర్రిపల్లి హర్షవర్ధన్ బంగారు, చరణ్ బంగారు, కాంస్య, శుశాంత్ కాంస్య, అభిషేక్ వెండి, రాజవర్ధన్ వెండి, చైత్ర కాంస్య, అభస్తు శ్రీమహా వెండి, కాంస్య, యవన్ కాంస్యలతో పాటూ 2బంగారు, 5వెండి, 6కాంస్య పతకాలు టోర్నమెంట్, ఆర్గనైజింగ్ అధ్యక్షుడు సురభి వేణుగోపాల్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లె రమేష్, ద్యావనపల్లి సాయికృష్ణ, వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సమ్మక్క - సారలమ్మ జాతర పనులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కొలనూర్ గుట్టలో దాదాపు 35 సంవత్సరాల క్రితం నుండి రంగరంగా వైభవంగా సమ్మక్క - సారలమ్మ జాతర పనులు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరిగే అమ్మవార్ల జాతర సందర్భంగా కొలనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం జాతరలో అమ్ముకోవడానికి వివిధ దుకాణ సముదాయాలను వేలంపాట నిర్వహించారు. మద్యం, కోళ్ళు, బోల్‌పాలాలు, బెల్లం, కొబ్బరికాయలు వేలంపాట నిర్వహించగా సమ్మక్క - సారలమ్మ ఆలయానికి వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయం ఆరు లక్షల పై చిలుకు వచ్చినట్లు సమాచారం. అదే విధంగా సమ్మక్క సారలమ్మ దర్శనానికి వివిధ గ్రామాల నుండి కాకుండా వివిధ జిల్లాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుంటారు. భారీ సంఖ్యలో భక్తులు హజరైనా సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమే అని ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా ఈసారైనా భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని పలువురు భక్తులు కోరుకుంటున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి భారీ ఎత్తున జరిగే సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపానికి శాశ్వతమైన రహదారులు నిర్మించాలని, భారీ ఎత్తున ఆదాయం వచ్చిన సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమే అని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా నాయకులు భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అన్ని రంగాల అభివృద్ధి

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ప్రభుత్వ రోడ్డు డ్రైనేజీలు అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని ఉప్పరిపేట్‌లో పలు కుల సంఘాలలో పర్యటించారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.జగిత్యాల పట్టణంలోని ఉప్పరిపేట్ యాదవ సంఘంలో సంఘ పెద్ద మనుషులను కలిసి వారి వినతి మేరకు యాదవ సంఘ భవనం ముందు సిసిరోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు.నూతన హనుమాన్ దేవాలయం కొరకు 5 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఉప్పరిపేట్ నుండి దగ్గులమ్మ గుడి వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ్రోడ్డు పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.చింతకుంట చెరువు మత్తడి నుండి గంజి నాలా వరకు శాశ్వత డ్రైనేజి నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించిన తయారు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ఇచ్చిన మాట తప్పకుండా అన్ని రంగాల అభివృద్ధి చేశామని బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రాష్ట్రం అప్పుల పాలతో పాటు అభివృద్ధిలో వెనుకంజ వేసిందని అన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో గ్రామాలు పట్టణాల అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామన్నారు.రోడ్లు డ్రైనేజిలు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు.వారికి ఆ ప్రాంత ప్రజలు జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి,గాజుల రాజేంధర్, బండ శంకర్,అల్లోల రమేష్‌రావు,కమల్, బుల్లిశేఖర్, అనిల్, దివాకర్,సంఘం పెద్దలు గంగాధర్,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారులకు,సిబ్బందికి జిల్లాలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్‌నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం



జరిగింది.శిక్షణలో భాగంగా జిల్లాలో పనిచేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిచేందుకు పోలీస్ అధికారులు,సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని,సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరి చేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు.ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్దతో అభ్యసించి సమయానుకూలంగా శాంత్రి భద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు.ఫైరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ శిక్షణలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్‌రావు,భీమ్‌రావు,డిఎస్పీలు వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి,రవీంద్రకుమార్,రంగారెడ్డి,ఎస్బీ సిసిఎస్ ఇన్స్పెక్టర్‌లు నాగేశ్వర్‌రావు,వెంకటేశ్వర్లు రిజర్వ్ ఇన్స్పెక్టర్స్‌లు జానిమియా,వేణు సిఐలు రిజర్వ్ ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం

## ప్రజా ఆకాంక్షలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది
## జయ జయహే గీతంను రాష్ట్రగీతంగా మార్చడం హర్షనీయం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రజా ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని,ఇందులో భాగంగానే ఉద్యమ సమయంలో ఉవ్వెత్తున ఎగిసి,స్వరాష్ట్రంలో నిరధరణకు గురైన జయ జయహే గీతాన్ని,రాష్ట్రగీతంగా మార్చడం హర్షనీయమని మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి అన్నారు.పట్టణంలోని స్థానిక ఇందిరా భవన్ ఆవరణలో రాష్ట్రగీతంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్రగీతంగా మార్చడంతో టిఎస్‌కు బదులు నెంబర్ ప్లేట్‌లను టిజిగా మార్చడం,గ్రూప్ పరీక్ష నిర్వహణ,షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ తో పాటు కులగణన వంటి ప్రజా హర్షతిరేక నిర్ణయాలను రాష్ట్ర క్యాబినేట్ ఆమోది ంచడం పట్ల టపాసులు కాల్చి,స్వీట్లు,పంచి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం అని,యావత్ ప్రజానీకం పోరాడం చేసి సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి,ప్రజా ఆకాంక్షలు తుంగలో తొక్కి,కేవలం వాటిని ఒక నినాదాలుగా మార్చిన పరిస్థితి రావడం దురదృష్టకరం అన్నారు.ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలు,ఉద్యమ ఆకాంక్షలు పక్కన పెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం,కేవలం వాళ్ల ఆకాంక్షలు నెరవేర్చుకోవడం కోసమే పదేళ్లు ప్రాకులాడారని విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2021లో అసెంబ్లీ సాక్షిగా జయజయహే గీతం అధికారికంగా మార్చారా అనే ప్రశ్నిస్తే సిఎం కెసిఆర్ ఆ పాటకు రాష్ట్రగీతంగా గుర్తింపు ఇవ్వలేదని సమాధానం ఇవ్వడం ఉద్యమ ఆకాంక్షల అమలుపై గత ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ అభయహస్తం ఆరు గ్యారంటీలలో 2 అమలు చేస్తున్నామని మరో రెండు గ్యారంటీలైన ఉచిత కరెంటు,500లకే సిలిండర్‌తో పాటు షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ,గ్రూప్ పరీక్షలు నిర్వహణ ప్రజాపకార కార్యక్రమాల అమలు దిశగా ముందుకు సాగుతుందన్నారు.ప్రజా ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజలంతా అండగా ఉంటూ,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 15-16 స్థానాలు కాంగ్రెస్‌పార్టీకి కట్టబెట్టాలని యావత్ తెలంగాణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం,కళ్లెపల్లి దుర్గయ్య,గుండ మధు,గాజుల రాజేంధర్,బీరం రాజేష్,కమటాల శ్రీనివాస్,రవీంధర్‌రెడ్డి,బొల్లి శేఖర్, పెద్దులు, రాంప్రసాద్‌శర్మ,గంగారెడ్డి,పూర్ణచందర్‌రెడ్డి,భాష ప్రకాష్,రాజిరెడ్డి,పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

# కష్టపడి కాదు-ఇష్టపడి చదవండి

### ఉన్నత స్థాయిలో ఎదగాలని గోల్ పెట్టుకోండి
### జగిత్యాల అరుణ హాస్పిటల్ పిల్లల వైద్యుడు డా.ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి
### కిక్ బాక్సింగ్ నేషనల్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి రూ.10 వేల విరాళం

బుగ్గారం,ప్రభాతవార్త :

చదువుకునే పిల్లలు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని,మానసిక ఆలోచనలు మాని ఉన్నత స్థాయిలో ఎదగడానికి గోల్ (లక్ష్యం )



పెట్టుకోవాలని ప్రముఖ సామాజిక వేత్త,జగిత్యాల అరుణ హాస్పిటల్ పిల్లల వైద్యుడు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.బుగ్గారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థిని ,విద్యార్థులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.పిల్లలు శారీరకంగా మానసికంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు పలు సూచనలు అందజేశారు.చదువు పట్ల ఏకాగ్రత పెంచుకోవడం,చెడు అలవాట్లు మానుట,మంచి అలవాట్లు నేర్చుకోవడం ,చదువులో నాణ్యతమైన ఉత్తీర్ణత సాధించుట,శరీర పరిశుభ్రత,మంచి పోషకాలు లభించే ఆహారం,రక్తహీనత లోపించకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు ఆహారం,జ్ఞాపకశక్తి పెంపొందించుకొనుట తదితర విషయాలపై అవగాహన కల్పించారు.అనంతరం బుగ్గారం జెడ్పి హైస్కూల్ నుండి కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నగునూరి హరీష్ అనే విద్యార్థికి డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి పది వేల రూపాయలు నగదు బహుమతి అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.పాఠశాల అధ్యాపక బృందం తరుపున కూడా హరీష్‌కు ఐదు వేల రూపాయలు నగదు బహుమతి అందించారు.పాఠశాల గెజిటెడ్ ప్రధానోపధ్యాయులు అన్నాడి మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు,విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి,మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహమాన్,ఎస్ఎంసి మాజీ చైర్మన్ మూల శ్రీనివాస్‌గౌడ్,కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్స గౌడ్,శ్రీగ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ నక్క రాజు,రాజేష్,అజీజ్,తాడెపు ప్రేమ్‌కుమార్,నన్నే విజయలతో పాటు అధ్యాపకులు రవిప్రసాద్,లచ్చయ్య, అశోక్,సత్యనారాయణ, వేణు ,శ్రీనివాస్, జయప్రద,రిమ్లా హసన్,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలంలోని కమలాపూర్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ వారి సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఇట్టి వైద్య శిబిరాన్ని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సుమన్ ప్రారంభించగా, ప్రతిమ ఆసుపత్రి వైద్యులు రోగులకు ఉచితంగా పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేశారు.కమలాపూర్ గ్రామానికి చెందిన ఒడ్డెటి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో ప్రతిమ మెడికల్ వైద్యులు అఖిల్,వరుణ్,అశోక్,మాధవి,గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్‌ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
తెలంగాణ జాతిపిత స్వరాష్ట్ర ఉద్యమ నాయకుడు రాష్ట్రాన్ని సాధించడం కోసం చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ ప్రజల కలలను సాకారం చేసిన యోధుడు, ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుని ఈనెల 4న ప్రస్తుత తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యలతో ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడాటాన్ని ఖండిస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం బిఆర్‌ఎస్ శ్రేణులు దహనం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవం తగ్గించేలా బరితెగించి తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి మాజీ సిఎం, తెలంగాణ జాతిపిత కెసిఆర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడటం సరికాదని ఇది రాజకీయాలలో సరైన విధానం కాదని ఇట్టి విషయాన్ని ఖండిస్తున్న న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, పార్టీ నాయకులు లింగంపల్లి సంజీవ్, శ్రీనివాస్‌గౌడ్, రాజన్న, శ్రీనివాస్, బర్ల అర్జున్, నల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త





## ఎఐఎవైఎస్ వేంపేట నూతన అధ్యక్షుడికి సన్మానం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
అల్ ఇండియా అంబేద్కర్ యువజనసంఘం వేంపేట్ శాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గన్నారపు శ్రీనివాస్‌ను ఎఐఎవైఎస్ మండలా ధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్‌కుమార్ శాలువతో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకెళ్ళాలని, అలాగే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎవైఎస్ గౌరవాధ్యక్షుడు మగ్గిడి ప్రసాద్, అనిల్‌కుమార్,బింగి శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## షబ్బే మెహరాజ్‌కు ఖబ్రస్తాన్, మజిద్ చుట్టుపక్కల శుభ్రం చేయించాలని కమీషనర్‌కు వినతి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
షబ్బే మెహరాజ్‌కు ఖబ్రస్తాన్, మజిద్ చుట్టుపక్కల శుభ్రం చేయించాలని మార్కెజి ఇంతేజామి కమిటి మిల్లత్ ఏ ఇస్లామియా అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఖబ్రస్తాన్‌లో పిచ్చి మొక్కలు తొలగించి లైట్‌లు ఏర్పాటు చేయాలని మజిద్ చుట్టుపక్కల శుభ్రం చేయించి ఫినాయిల్, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి ఉపాధ్యక్షుడు ఫారుఖ్ అలీ, మీర్జాబేగ్, షేక్ సాదక్, హుస్సేన్, సమియోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల వివరాలు తెలిపాలని కమిషనర్‌కు వినతి




**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ పురపాలక సంఘం ముట్టడి కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. అనంతరం కమీషనర్‌కు కా ంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు జెట్టి లింగం మాట్లాడుతూ ఎమ్మెల్యే నివాసంలో, ఫాం హౌస్‌లో ఎంత మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారో వారి వివరాలు తెలపాలని అలాగే కలెక్టర్‌కు వివరాలు అందజేయాలనిడిమాండ్ చేశారు. వారిని తిరిగి రీకవరి చేసుకుని మున్సిపల్ విధుల్లోకి తీసుకోవాలని గతంలో మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యేల ఇంట్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన జీతాలను మజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యేల నుండి రికవర్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతమాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యామ రాజయ్య, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లక్ష్మన్, అందె మారుతి, ఎండి రైస్, పొట్ట ప్రేమ్, రమేష్, కొమ్ముల తిరుపతిరెడ్డి, ముఖీం, కంబ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ఒక్కినవా విద్యార్థులకు బంగారు పతకాలు

**వేములవాడ, ప్రభాతవార్త.**
కరీంనగర్‌లో ఈ నెల 3, 4న జరిగిన ఇండో, నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో వేములవాడ ఒక్కినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు పతకాలు గెలుచుకున్నారు. కటస్ కుమ్మితే 14 సంవత్సరాల విభాగంలో ఎండి.అప్సర్‌కు బంగారు పతకం, 8 సంవత్సరాల విభాగంలో ఎ.ఆర్యనంద్, సిహెచ్.సూర్య జయచంద్ర బండారు, వెండి పతకాలు సాధించినట్లు కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరాటే కోచ్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు. కరాటే ఇండియా చీఫ్ ఎల్.నాగేశ్వర రావు, కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ పతకాలతోపాటు సర్టిఫికేట్‌ను విద్యార్థులకు అందజేశారు. 11 రాష్ట్రాల నుంచి సుమారు 1100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కొండ దేవయ్య, జిల్లా అసోసియేషన్ నాయకులు ఆర్.విజయ్, కూరగాయల శ్రీనివాస్, మంగళగిరి శ్రీనివాస్, రజనీకాంత్, దుండగుల తిరుపతి, లోలపు రాజు, దుండగుల దేవయ్య, ఎం.తిరుపతి, కనికరపు రాజశేఖర్, కావ్యలు అభినందించారు.

## వాసవి గార్డెన్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



సాయి వాసవి వాడకట్టు సంఘం ఆధ్వర ్యంలో పట్టణంలోని వాసవి గార్డెన్ అధ్యక్షులుగా ఎన్నికైన కోట కిరణ్‌కుమార్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సంఘ సభ్యులుకు ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటానని చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన ్న పేద విద్యార్థులు తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రేగేళ్ళ సోమేష్, చొక్కయ్య, శంకర్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు విశేష స్పందన



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు విద్యార్థిని విద్యార్థులు అదిక సంఖ్యంలో హాజరై ఇంటర్వ్యూ అందజేశారు. టైమ్స్ ప్రో వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించగా సుమారు 200 మంది డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువకులనుపరిక్షించినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ మేరకు కరస్పాండెంట్ వేణుగోపాల్ మాటాల్డఉతూ నిరుద్యోగ నిర్మూలనకు ఈ ప్రాంత యువకులకు ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో మేలు చేస్తాయని, విద్యార్థులు మెళుకువలు నేర్చుకోవడం జరుగుతుందన్నారు. గతంలో జరిపిన జాబ్‌మేళాల్లో ఎంతో మంది ఉపాధి పొందుతున్నారాని మా కళాశాలకే కాకుండా ఈ ప్రాంత నిరుద్యోగుల ఉద్యోగాల కల్పనకు ఇలాంటి మేళాలు మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినయ్, ప్రిన్సిపాల్ కోలు రవి, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బిజెపి వేములవాడ రూరల్ మండల కార్యవర్గ సమావేశం, వర్క్‌షాప్

**వేములవాడ, ప్రభాతవార్త.**
కరీంనగర్ పార్లమెంట్‌లో గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామంలో, ఇంటింటికి బిజెపి గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండల కార్యవర్గ సమావేశం వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. మంగళవారం గావ్ చలో బస్తీ ఛలో అభియాన్‌లో భాగంగా ప్రవాసి కార్యకర్తలను నియమించారు. 24గంటలు గ్రామంలోనే ప్రవాసి కార్యకర్త ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, బిజెపి కమిటీలను నియమించి, స్థానిక ప్రజాప్రతినిధులను కలవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం దేశం మొత్తం జరుగుతుందని తెలిపారు. మంగళవారం పూర్తి స్థాయిలో 17 గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి తెలిపారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# అందుబాటులో ఉండాలి.... సమస్యలు పరిష్కరించాలి





- తాగు నీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులకు శిక్షణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలోని అయాగ్రామాలలో ఇటీవల నియామకమైన ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని,సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేక అధికారులకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సుచించారు.సోమవారం సమీకృత కార్యలయంలో గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవి కాలం ఇటీవల ముగిసిన నేపథ్యంలో జిల్లాలోని ఆయా గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు ప్రత్యేక అధికారులను నియమించిందని అన్నారు. స్పెషల్ అధికారు విధుల బాధ్యతలపై జడ్పి సిఈవో గౌతం రెడ్డి వివరించారు.ఈ నెల 7వ తేది నుండి 15 తేది దాక ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టమన్నామని వెల్లడించారు.గ్రామంలోని యువత,మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కొరారు.గ్రామల అభివృద్ధి చేసి మంచి అవకాశం అధికారులది అన్నారు.స్పెషల్ అధికారుల గ్రామల పంచాయితిలను అదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు.గ్రామలలో నీటి ట్యాంకర్లతో నీరు వస్తుందా తనీఖీ చేయాలని అన్నారు. ట్యాంక్ నుంచి గ్రామలలో ప్రతి ఇంటికి నీరు సరఫరా అవుతుందా చుసుకోవాలని అన్నారు.నీటి సమస్య రాకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో చెత్త సేకరణ నిత్యం జరిపించాలని ప్రతి జిపి ట్రాక్టర్ ఉదయం వెళ్లేలా చూడాలన్నారు. తడిపోడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.వీది దిపాల నిత్యం వెలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గత ఏడాది జిల్లాలో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేశామని గుర్త చేశారు.ప్రస్తుత ఈ ఏడాది 80శాతం పూర్తి అయిందని తెలిపారు.ఈ ఏడాది 80శాతం పూర్తి అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమి,జిల్లా పంచాయితి అధికారి రవీందర్,మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానికి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేత్రదాత బావు ఎల్లయ్య సంస్మరణ సభ



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన నేత్రదాత బావు ఎల్లయ్య సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా వచ్చిన బంధుమిత్రులకు అవయవ, శరీర, నేత్ర దానాలపై అవగాహన కల్పించారు. నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమానికి వచ్చిన ఎంపిటిసి కొరెంగుల శ్రీనివాస్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ డాక్టర్ తాజ్ జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు కొడుకులు, కోడండ్లు తిరుపతి, రమాదేవి, కృష్ణమూర్తి, శోభ, కూతురు లక్ష్మి, శ్రీనివాస్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, పృథ్వీరాజ్, మండల అధ్యక్షులు డాక్టర్ వేణు అభినందనలు తెలిపారు.

# భువనగిరి జిల్లా హాస్టల్స్‌లో హాస్టల్స్ విద్యార్థినిలా మరణానికి కారుకులపైన చర్యలు తీసుకోవాలి

### ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** భువనగిరిలో పదోవతరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయిని,మృతి కారులకపైన చర్యలు తీసుకోవాలని ఏబివిపి రాష్ట్ర కన్వీనర్ మారవేణి రంజిత్ డిమాండ్ చేశారు. మృతి చెందని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని,మృతి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణంలోని సంజీవయ్య కమాన్ వద్ద సోమవారం ఏబివిపి అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ హాస్టల్ లోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశించారని అన్నారు.వార్డెన్ వసతి గృహలో ఎలా అనుమతించారిని పిర్యాదు చేసిన వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. వసతి గృహలో భద్రత వైఫల్యం స్పష్టంగా కనిపింస్తుందని అన్నారు. రాష్ట్రంలో హాస్టల్స్ గురుకులాలు కేజిబివిలో జరుగుతున్న సమస్యలపైన అరాచకాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.విద్యార్థుల వసతి గృహల్లో భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు, ఎస్ఎఫ్‌డి జిల్లా కన్వీనర్ రాజు,అమర్నాథ్,శివ చందు, ప్రణయ్, యశ్వంత్, భారత్, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గానికి పదవివిరమణ ఆత్మీయ సమ్మేళం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో గ్రామ పంచాయతి అవరణలో సర్పంచుల పదవివిరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు తాజ మాజీలు సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు,ముత్తయ్య,ఉపసర్పంచ్ మారు శ్రీనివాస్,వార్డు సభ్యులకు శాలువలతో సన్మానించారు,ఈసందర్భంగా మాట్లాడుతూ గడిచిన ఐదుయేళ్ళ కాలంలో గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులను చేశామన్నారు. ఈ పాలన సహకారించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలన్నారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడ దారిశెట్టి రాజేష్, కార్యదర్శి రామకృష్ణ,ఉపాధ్యాయులు,అంగన్‌వాడి టీచర్లు,యువకులు పాల్గొన్నారు.

# మాజి సిఎం కేసిఆర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తే సహించం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాణ మాజి సిఎం కేసిఆర్‌పై సిఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలు నిరసనగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ అధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బోమ్మ దగ్దంని పోలీస్‌లు అడ్డుకున్నారు.పోలీసులు నాయకుల మద్య తోపులాట జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సిఎం హోదలో ఉండి మాజి సిఎంపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. అనుచిత వాఖ్యలు చేస్తే బిఆర్ఎస్ నాయకులు ఉరుకోం అన్నారు.అంబేద్కర్ చౌరస్తాలో ఉద్రికత్త చోటు చేసుకుంది.సిఎం హోదలో భాష విదానం తెలియకా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం విడురగాంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపణి,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సింగిల్ విండో తాత్కాలిక చైర్మెన్‌గా దేవరాజం



**కథలాపూర్, ప్రభాతవార్త :** మండలంలోని సిరికొండ సింగిల్ విండో చైర్మెన్ చుక్క దేవరాజంపై అవిశ్వాసం పెట్టారు. ఈ అవిశ్వాసంలో పాలక వర్గం దేవరాజంకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఓడిపోయారు. సింగిల్ విండో తాత్కాలిక చైర్మెన్‌గా ప్రజాగాయకుడు బత్తుల నరేష్‌లను నియమించారు.

## ప్రత్యేక అధికారికి
# పుష్పగుచ్ఛం అందజేత

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని అయిలాపూర్ గ్రామ ప్రత్యేక అధికారిగా ఎంపీఓ నీరజ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా గ్రామ యువకులు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈమేరకు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి నవీన్,రవి కుమార్, సందయ్య, సూర్యకిరణ్, యువకులు, గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతను పూడ్చకుండ వదిలేశారు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని కల్లూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహా సమిపంలో మిషన్ భగిరత లికేజి పైపు లైన్ మరమత్తు చేసిన గుంతను నెల నుంచి పూడ్చకుండ అలాగే వదిలేయడంతో వాహనదారులకు,విద్యార్థులకు పశువులకు ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. దీనిని వెంటనే మరమత్తు చేయాలని అధికారులను కోరుతున్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఔదర్యం

- పేద విద్యార్థుల అల్పాహారం కోసం మొదటినెల జీతం
- విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి
- చదువుపై ఇష్టం ఉంటే విజయం బానిసవుతుంది
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఔదార్యాన్ని చాటుకుని మానవతా విలువలకు మార్గదర్శకంగా నిలిచారు. తాను ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకున్నానని తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి పి.హెచ్.డి. పూర్తి చేశానని పేర్కొంటూ చొప్పదండిశాసన సభ్యునిగా ఎన్నికైన మేడిపల్లి సత్యం తన మొదటినెల జీతం లక్షన్నర రూపాయలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల అల్పాహారం కోసం అందించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి చెక్కును అందించారు. గత కొద్ది రోజుల క్రిందట నియోజకవర్గంలోని గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం కోసం మూప్పైవేల నగదును సైతం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. చదువుపై కష్టం అనకుండా ఇష్టంతో చదువుకుంటే విద్యార్థులకు విజయం బానిస అవుతుందని



అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తుందని వాటిని వినియోగించుకుని ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నారని పరీక్షల సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అదనపు సమయంలో చదువుకునేందుకు అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నామని అందుకు తనవంతుగా మొదటినెల శాసనసభ్యుని వేతనం నుండి లక్షన్నర రూపాయాలను అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఆర్పిలతో పాటు గ్రామ వివోఏలకు రూ.10 వేలు వేతనం అందేలా కృషి
పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళా సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమంకు కట్టుబడి ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో మెప్మా పరిధిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్‌ల సమస్యల పరిష్కారంపై ఏర్పాటు చేసిన సమావేశంకు జీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌ల సంఘం పక్షాన తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీవన్‌రెడ్డికి ఆర్పిలు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత, బలోపేతంతోనే కుటుంబం,సమాజం బాగుపడుతుందన్నారు. 2004లో స్వర్గీయ మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు అండగా నిలిచేందుకు పావలా వడ్డీ పథకాన్ని ప్రారంభించి అమలు చేశారన్నారు.2009-14 మధ్య కాలంలో పావలా వడ్డీ రాయితీ అమలు చేయకపోగా,అమలు ప్రయత్నం సైతం పెండింగ్‌లో ఉండడం దురదృష్టకరం అన్నారు.గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే మరిన్ని పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆర్పిలకు గత ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదలయ్యేలా చూడడంతో పాటు,ఎప్రిల్ తర్వాత రిసోర్స్ పర్సన్‌లకు రూ.10 వేలు వేతనం అందేలా చూస్తామని,ఇదే తరహాలో గ్రామస్థాయిలో పనిచేసే వివోఏలకు సైతం పదివేల వేతనం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు.2014కు పూర్వం పిఎఫ్ కలిగిన వారికే బిడి పెన్షన్ వచ్చిందని,తర్వాత క్రమంలో ప్రకటనలు తప్ప 2018



కు పూర్వం పిఎఫ్ కలిగిన వారికే బిడి పెన్షన్ వచ్చిందని,తర్వాత క్రమంలో ప్రకటనలు తప్ప 2018 తర్వాత కొత్తగా ఒక్క బిడి పెన్షన్ మంజూరు కాలేదన్నారు.జగిత్యాల పట్టణంలో ఉన్న మెప్మా బిల్డింగ్‌ను తిరిగి మెప్మాకే అప్పగించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు ఎంతో అన్యాయం జరిగిందని మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్పీలు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ పిప్పరి అనితతో పాటు జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తుకు మార్చి 31 వరకు గడువు పొడగింపు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2023-24 సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌కు వివిధ జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలలో చదువుతున్న మైనారిటీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 31 వరకు గడువు పొడగించడం జరిగిందని జిల్లా మైనారిటీస్ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు వెబ్‌సైట్‌లో ఫ్రెష్, రెన్యూవల్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మైనారిటీ విద్యార్థులు నమోదు చేసుకోవాలని, దరఖాస్తుతోపాటు అవసరమగు డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేసి, కళాశాలలో ఇవ్వాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మంథనిలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

అడ్డు అదుపులేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక
- అక్రమ ఇసుక రవాణ పై కొరవడిన అధికారుల నియంత్రణ

**మంథని - ప్రభాతవార్త:** ఒక వక్క మానేరు మరోవక్క గోదావరి నదిలోని ఇసుకను ఇసుక మాఫియా ఇష్టారీతిలో యదేచ్చగా దోచుకుంటున్నారు. అధికారులను ఇసుక మాఫియా వారి కనుసన్నల్లో ఉంచుకుని పట్టపగలు, అర్ధరాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. మంథని మండలంలోని గుంజపడుగు, మంథని పట్టణ శివారులోని గోదావరి నది నుండి ఇసుకను ట్రాక్టర్ల ద్వార మాఫియా యదేచ్చగా తరలిస్తున్నారు. అదేవిధంగా ఖమ్మంపల్లి, గోపాల్‌పూర్, చిన్నఓదాల, అడవిసోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల నుండి మానేరు నది ద్వార ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపైన అధికారుల నియంత్రణ లేకపోవటంతో ఇసుక మాఫియా తమ ఇష్టారీతిలో ఇసుకను తరలిస్తున్నారు. మంథని ప్రాంతం నుండి ఇసుకను ముత్తారం, రామగిరి మండలాలకు తరలిస్తున్నారు. గతంలో గోదావరినదిలో నిండుగా నీరు ఉండటంతో ఇసుక లభ్యం కాకపోవటంతో కేవలం మానేరు నది నుండి మాత్రమే ఇసుకను తరలించే వారు ప్రస్తుతం గోదావరినది ఎండిపోయి ఉండటంతో అక్రమ దారులకు గోదావరినది నుండి యదేచ్చగా ఇసుకను తరలిస్తున్నారు. ఒక వక్క ఇసుక క్వారీల మూలంగా ఈ ప్రాంతం నుండి ఇసుక వందలకొద్ది లారీల్లో ఇసుక తరలిపోతుండా



వాటికి మేమేమి తక్కువ కాదు అన్న రీతిలో ఇసుక మాఫియా ట్రాక్టర్ల ద్వార ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లను గ్రామాల్లో అతివేగంగా నడిపించటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. దీనిపైన మైనింగ్ అధికారులు దృష్టి సారించి అక్రమంగా ఇసుకను తరలించే వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా స్థానికంగా ఉండే రెవెన్యూ, పోలీసు అధికారులు సైతం అక్రమంగా తరలిపోయే ఇసుక ట్రాక్టర్లపైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజలకు డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా సేవలందించడం అదృష్టంగా భావిస్తా

- ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్




**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా సేవలందించడం అదృష్టంగా భావిస్తానని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్ అసోసియేషన్ 9వ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈమేరకు ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ వైద్యుడిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించడం ఎంతో సంతోషానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్త ఆర్థోపెడిక్ సర్జన్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిడికె 10 ఓసిపి పిఓగా ఎన్.రాధాకృష్ణ



- సామర్థ్యం, నాయకత్వం ఉన్న వ్యక్తి ఎన్.రాధాకృష్ణ: జీఎం సుధాకర్ రావు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ ఆర్జీ 3 ఏరియా ఓసిపి 1 పిఓ ఎన్.రాధాకృష్ణ జిడికె 10 ఓసిపి పిఓగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిడికె 10 మైన్ అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గని మేనేజర్ సుధాకర్ రావు రాధాకృష్ణకు పుష్ప గుచ్ఛాన్ని అందించి, శాలువాతో సత్కరించి, సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ సంస్థ తనపై నమ్మకంతో అదనపు బాధ్యతలు అందించడం వల్ల తనకు సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా సంస్థ తనపై పెట్టిన అదనపు బాధ్యతలను కూడా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడంలో తనవంతు కృషిచేస్తానని పునరుద్ఘాటించారు. అలాగే జిడికె 10 మూసివేసే ప్రక్రియ వేగవంతం చేయాలని, ఆర్జీ కోల్‌మైన్ గ్రౌండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు ఓసిపి 1 మేనేజర్ ఉదయ్ హరిజన్, పిఈ ఆర్.శ్రీనివాస్‌ని, ఓసిపి 1 అధికారులను, సూపర్ వైజర్లను, ఉద్యోగులను, యూనియన్ నాయకులను, కాంట్రాక్టు కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జీఎం సుధాకర్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణ, నాయకత్వం, నిబద్ధత ఉన్న వ్యక్తి ఎన్.రాధాకృష్ణ అని, సంస్థలో సామర్థ్యం ఉన్న ఉద్యోగులను గుర్తిస్తుందని అన్నారు. ఆర్జీ 3 ఏరియాలో ఓసిపి 1 మైన్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ఎన్.రాధాకృష్ణ నాయకత్వంలో ఓసిపి 1 మైన్ 55 రోజుల ముందుగానే ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిందని, అదే విధంగా జిడికె 10 ఓసిని కూడా సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తారని నమ్మకం ఉందని అన్నారు. కార్యక్రమంలో పిఈ శ్రీనివాస్, ఎస్ఓఎం ఉదయ్ హరిజన్, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి, కాలరీ ఇంజనీర్ నజీర్ అహ్మద్, జిడికె 10 ఫిట్ ఇంజనీర్ కాంతయ్య తదితరులున్నారు.

# టీస్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలోని ధరూర్‌రోడ్డులో సోమవారం టైమ్‌పాస్ టీ బ్రాంచ్ ప్రారంభించారు.టైమ్‌పాస్ టీ స్టాల్ అధినేత మధుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.వారి వెంట దేవేందర్‌రెడ్డి,శీలం సురేందర్,నరేష్,వేణు,మైపాల్,వంశీ,తదితర నాయకులు ఉన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో రసాభాస

**- ఉద్యమకారుడి ఆందోళన గంటపాటు నిలిచిన సమావేశం**

**కరీంనగర్,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు ఆ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారుడు కామారపు శ్యామ్ కార్యకర్తల సమావేశంలో ఆందోళన చేపట్టారు. సోమవారం కొత్తపల్లి మండలం రేకుర్తిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్యామ్ చేసిన ఆందోళన కరీంనగర్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. కామారపు శ్యామ్ అనే వ్యక్తి బీఆర్ఎస్ పార్టీలో మొదటి నుండి పని చేస్తున్న గుర్తింపు ఇవ్వడం లేదు అని సమావేశంలో ఆందోళన చేపట్టారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారులు పార్టీలో కనుమరుగై పోతున్నారని సమావేశం మధ్యలో లేచి నిలబడి ఆందోళన చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుడిగా పనిచేశానని, కేసులకు సైతం భయపడకుండా పోరాటం చేసినప్పటికీ నేడు పార్టీలో తగిన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. ఎప్పుడు ప్రజాప్రతినిధుల వెంట ఉండి జై కొడుతూ, చెంచాగిరి చేసే వారికి ఇన్నాళ్ళు పదువులు కట్టబెట్టారని ఆరోపించారు. అందుకే ఈ సారి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవల్సి వచ్చిందని శ్యామ్ విమర్శించారు. ఇప్పటికైనా పార్టీ కోసం పని చేసే వారిని



రాష్ట్ర, జిల్లా గుర్తించాలని శ్యామ్ కోరారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కార్పొరేటర్లపై, నాయకులపై మాత్రమే ఆశలు పెట్టుకొన్నారు. వాళ్ళు చెప్తే ఓట్లు ప్రజలు వేస్తారా అని శ్యామ్ ప్రశ్నించారు.. ఈ ఆందోళన కారణంగా సమావేశం సుమారుగా గంటపాటు రసాభాస నెలకొంది. ఏది ఏమైనప్పటికీ ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉండి, ఈ అంతర్గత విబేధాలు ఒక్కసారిగా జిల్లా నాయకుల ముందే తెరపైకి రావడంతో మరి ఎటువంటి చర్యలు తీసుకొని పార్టీలో ఉన్న కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువస్తారో చూడాలి మరి.

## కరీంనగర్‌లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల వరుస స్పెషల్ డ్రైవ్, వాహన తనిఖీలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్‌లు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ మాట్లాడుతూ.. సోమవారం కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించమన్నారు. ఈ డ్రైవ్‌లో కిటికీ అద్దాలపై బ్లాక్ ఫిల్మ్ కవర్ వాడుతున్న కార్లు, వాహనాలపై దృష్టి పెట్టామన్నారు. అవి వాడే కార్లను గుర్తించి పట్టుకున్నామన్నారు. అప్పటికప్పుడు వాటిని తొలగించామన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా వాహన యజమానులు కార్ల కిటికీ అద్దాలకు ఎటువంటి బ్లాక్ ఫిల్మ్‌లు ఉంచరాదని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు దాదాపు 50 వాహనాలను ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో గుర్తించామన్నారు. పట్టుబడిన కార్లకు ఈ చలాన్ ద్వారా జరిమానాలు విధించామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదారులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు. కరీంనగర్‌లో



ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, ఖరీముల్లాఖాన్‌తో పాటుగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఇషాక్, శనిగల శ్రీకాంత్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు ఇండోర్ నేపాల్ కరాటే ఛాంపియన్షిప్‌లో బంగారు పతకాలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఇండో నేపాల్ కరాటే చాంఫియన్షిప్‌లో కరాటేలో బంగారు పతకాలు రావడం పట్ల సోమవారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. క్రీడలలో కరాటేకు ప్రత్యేకత ఉన్నదని, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన క్రీడగా పిలువబడినదని పేర్కొన్నారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు తెలిపారు. ఈ క్రమంలో శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఫిట్ ఇండియా లక్ష్యసాధనలో భాగంగా గోజు రోజు కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడినటువంటి ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్షిప్‌లో పాఠశాలకు చెందినటువంటి ఓ.వంశవర్ధన్ 8వ తరగతి అండర్ 12 బాలుర విభాగంలో వెపన్లో బంగారు పతకం, కటాలో కాంస పతకం, ప్రణవి గౌతమ్ 3వ తరగతి అండర్ 12 బాలికల విభాగం వెపన్‌లో రజతం, కటాలో రజతం, కుమిటేలో రజత పతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు



పుష్పగుచ్చాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేసి, రాబోయే రోజుల్లో మరిన్ని టోర్నమెంట్‌లలో పాల్గొని, అంతర్జాతీయ ఖ్యాతిని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడపై కత్తి పెట్టి.. పుస్తెలతాడు ఎత్తుకెళ్లి

**- మహిళ పై ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తుల దాడి**
**- తెల్లవారుజామున మహిళ మూత్ర విసర్జనకు వెళ్లుతుండగా ఘటన**
**- రూ.2 లక్షల విలువగల బంగారం లాక్కెళ్లిన దొంగలు**
**- మంగళ్లపల్లిలో జాగిలాలతో పోలీసుల దర్యాప్తు**
**- బాధిత మహిళను విచారించిన ఏఎస్పీ చంద్రయ్య**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెల్లవారుజామున ఇంటి ముందు ఉన్న బాత్‌రూంలోకి మూత్ర విసర్జన చేసేందుకు వెళ్లుతున్న మహిళ పై ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు మెడపై కత్తి పెట్టి, పుస్తెలతాడుతో పాటు చెవుల కమ్మలను లాక్కెళ్లిన ఘటన కోనరావుపేట మండలం మంగళ్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్లపల్లి గ్రామానికి చెందిన నంది సిద్ధవ్వ మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు, చెవులకు ఉన్న కమ్మ,బుట్టాలు రూ. 2 లక్షల విలువల కలిగిన వాటిని ఇద్దరు వ్యక్తులు ఎత్తుకోని ద్విచక్రవాహనం పై పరారీ అయ్యారు. సిద్ధవ్వ సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఇంటి ముందుకు లైట్ వేసి, బాత్ రూంకు వెళ్లుతున్న సమయంలో అక్కడే కాపు కాస్తున్న ఇద్దరు ముసుగు ధరించిన వ్యక్తులు కత్తి మెడ పై పెట్టి పుస్తెలతాడు లాక్కొగా, చెవుల కమ్మ బుట్టాలు తీసుకోని ద్వి చక్రవాహనం పై బాధితురాలు ఇంటి ముందు ఉన్న సంది గుండా పారిపోయారు. దీంతో సిద్ధవ్వ కేకలు వేయడంతో భర్త రామయ్య వచ్చిన చూసే



సరికి దొంగలు పారిపోయారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి ఎస్సై డి.అంజనేయులు చేరుకోని బాధితురాలు ఫిర్యాదు మేరకు జాగిలాలతో దొంగతనం జరిగిన ప్రదేశంలో దర్యాప్తు చేశారు. కానీ మహిళ బాత్‌రూంకు వెళ్లె సమయంలో ఎలా దొంగతనం చేశారనీ, లేక తెలిసిన వారి పనేనా, మిగితా వారి ఇంట్లో చోరీ చేసే సమయంలో బాధితురాలు కనిపించిందా అనే అనుమానాలు స్థానికులను వేధిస్తున్నాయి. లేక రెండు, మూడు రోజులుగా ఆ ప్రాంతంలో దొంగలు పసిగట్టరా లేక యాధృశ్చికంగా జరిగిన ఘటన అనే కోణంలో పోలీసులు విచారణ సాగిస్తున్నారు. ఏది ఏమైనా ఈ చోరీ మాత్రం పోలీసులకు దొంగలు సవాలు విసిరారు. ఘటన స్థలంలో పోలీసులకు ఎలాంటి క్లూ దొరకపోవడం, గ్రామంలో సీసీ కెమెరాలు లేకపోవడం, అదేవిధంగా వచ్చిన



దొంగలు ముసుగులు ధరించడంతో పోలీసులకు సవాలుగానే మారింది. అదేవిధంగా కోనరావుపేట మండల కేంద్రంలో చక్రపాణి ఇంట్లో కూడా ఆదివారం దొంగతనం జరగడం, దానికి ఈ చోరీతో ఏమైనా సంబంధం ఉందనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. ఘటన స్థలాన్ని ఏఎస్పీ చంద్రయ్య చేరుకోని, బాధితురాలును దొంగతనం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై అంజనేయులు, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు. అయితే మండలానికి దూరంగా ఉండే ఈ గ్రామం ప్రశాంతంగా ఉండడం, పోలీసులు ఈగ్రామానికి గస్తీకి రావడంతో దొంగతానికి సులభంగా మారిందనీ స్థానికులు చర్చించుకుంటున్నారు.

# కరీంనగర్ వార్త

## 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో ఈ విద్యా సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం జిల్లాలోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోతిరాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 10వ తరగతిలోని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతను సాధించాలనే దిశగా ఉదయం 8:30 నుండి 9:30 వరకు తిరిగి సాయంత్రం 4:45 నుండి 5:30 వరకు రోజుకోక సబ్జెక్టు వారిగా ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతుందని, ఈ తరగతులకు హాజరయ్యే విద్యార్థుల కొరకు ఉప్మా మొదలైన పౌష్టికాహారాన్ని ఏడురోజుల పాటు అందించేలా ప్రణాళికను రూపొందించాలన్నారు. జిల్లాలో బ్యాక్ లాగ్ విద్యార్థులను గుర్తించి వారికి కూడా ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, విద్యార్థులకు కఠినమైన పదాలతో కాకుండా సరళంగా ఉంటు త్వరగా అర్థం చేసుకునేలా, ముఖ్యమైన పాఠాలను బోధించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నభోజనం నిర్వహించే డైనింగ్ హాల్‌ను పరిశీలించి ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, ఇతర అధికారులు, టీచర్లు పాల్గొన్నారు.

## రెండో విడత దళిత బంధు వెంటనే అమలు చేయాలి

**- పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ ని ఎన్నుకుని హుజురాబాద్ దళిత కుటుంబాలన్నింటికి దళిత బంధు అమలు చేశారని, అందులో భాగంగా కొంత మందికి రెండో విడత రావాల్సి ఉన్నప్పటికి ప్రభుత్వం మారడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అకౌంట్లను ఫ్రీజ్ చేయించి వారి జీవితాలను ఆగం చేసిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఆయన నియోజకవర్గ దళిత బంధుతో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన బాధితులకు సానుభూతి తెలిపారు. బ్యాంకులు ఫ్రీజ్ చేసిన దళిత బంధు అకౌంట్‌లను ఫ్రీజ్ ఎత్తివేసి హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికి వెంటనే రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

## - టిపిసిసి ఎస్సి సెల్ మాజీ జాయింట్ కన్వీనర్.. రమేష్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ఇష్టానుసారంగా విమర్శించేస్థాయి బిఆర్ఎస్ నేతలకు లేదని, హుజురాబాద్ ఎమైల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటే.. ఖబర్దార్.. తిరుగుబాటు తప్పదని, కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని టిపిసిసి ఎస్సి సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ హుజురాబాద్ విలేకరుల సమావేశంలో తీవ్రంగా దుయ్యబట్టారు. తెలంగాణలో దొరల గడీలపాలన నుండి ప్రజలు విముక్తులయ్యారని, ఇక బిఆర్ఎస్ నేతల బ్లాక్‌మెయిల్ రాజకీయాలు పనిచేయవన్నారు. ప్రజలను బ్లాక్‌మెయిల్ చేసి గెలిపిస్తే. విజయయాత్ర.. లేదంటే నా శవయాత్ర.. అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించిన కౌశిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. కేసిఆర్ మెప్పుకోసం కౌశిక్‌రెడ్డి అవాక్కులు.. చెవాక్కులు మాట్లాడితే.. సహించేదిలేదని రమేష్ స్పష్టం చేసారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అయిన కాలేదని, ఇంత దిగజారి బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై సభ్యత లేకుండా.. సంస్కారం లేకుండా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని తూచ తప్పకుండా అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రాన్ని అందకారం చేయాలని కేసిఆర్ కుట్రలు చేశాడని, అది గమనించిన ప్రజలు సరైన సమయంలో.. సరైన తీర్పును ఇచ్చారని దళితనేత రమేష్ బిఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. రేపు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సంఖ్యలో పార్లమెంట్ స్థానాలు వస్తాయని, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని రమేష్ ఆశాభావం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ఇది ప్రజల ప్రభుత్వం.. ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం.. అని ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యడానికి సిద్దంగా ఉన్నారని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బిత్తర చుట్టేయబోతుందని రమేష్ జోస్యం చెప్పారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి దిగజారిన విమర్శలు ఎవరు చేసిన సహించేదిలేదని రమేష్ అన్నారు.






# అపరశబరిమలైలో.. మార్చి 25న మహాకుంభాభిషేకం

## - పుష్పగిరి పీఠాధిపతుల రాక.. వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యేక దైవంగా విరాజిల్లుతూ అపరశబరిమలైగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామిని ప్రతిష్టించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా మార్చి 25న పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విధ్యా శంకర భారతీ స్వామి, బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వాముల ఆధ్వర్యంలో పుష్కర మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి తెలిపారు. 1995 సంవత్సరంలో జమ్మికుంట ప్రాంత ప్రజలు, వ్యాపార వర్గాల సహాకారంతో ఆనాడు 2కోట్ల రూపాయల ప్రజా విరాళాలతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపరశబరిమలైగా పేరుగాంచి, లక్షలాది మంది అయ్యప్ప స్వామి భక్తుల మనస్సును చొరగొన్న మహా పుణ్యక్షేత్రం జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం. ఈ ఆలయం చుట్టూ అనేక జిల్లాల అయ్యప్ప భక్తులకు కొంగు బంగారంగా మారింది. ఆనాటి నుండి ఆలయంలో నిత్య పూజలు, పర్వదినాలలో గణపతి హోమాలు, కలశాభిషేకాలు, అనేక ప్రత్యేకమైన పూజలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. మార్చి 23వ తేది నుండి 25వ తేది వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు లక్ష్మి గణపతి పూజలు, కలాభిషేకాలు, సుదర్శనహోమాలు, శ్రీ చండీయాగం నిర్వహించడం జరుగుతుందని వెంకటేష్ శర్మ పేర్కొన్నారు. జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగిన ఉత్సవ కమిటీ సమీక్ష సమావేశానికి వెంకటేష్‌శర్మ హాజరై దిశనిర్దేశం చేసారు. కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టపక్కల జిల్లాల అత్యున్నతమైన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, అయ్యప్ప స్వామి ఆలయాల ధర్మకర్తలు అధిక సంఖ్యలో హాజరవుతారని వెంకటేష్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కనివిని ఏరుగని రీతిలో వ్యయ ప్రయాసాలకు ఒరవకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యేందుకు ఈ ప్రాంతంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. " ఇంటింటా అయ్యప్ప.. 25 వసంతాలు" నామకరణంతో కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశానికి అయ్యప్ప గురుస్వాములు ఆలయ ప్రధానతంత్రి గుడవర్తి శ్రీనివాసశర్మ, మామిడాల మనోహర్, ఎం ప్రదీప్‌కుమార్, ముష్కె వీరరాజు, ఎనిమిండ్ల రాజేంద్రప్రసాద్, జగదీశ్వర్, సహార శ్రీనివాస్, కంకణాల సురేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, సామాలా ప్రతాపరెడ్డి, ఎదులాపూరం అశోక్, మురళి, వెంకట్‌రెడ్డి, మధు స్వామి, ఒగ్గే రమేష్‌లతో పాటు పలువురు గురుస్వాములు పాల్గొన్నారు.

# బండి సంజయ్ చొరవతో ఉప్పల్ ఆర్‌వోబి పనులు వేగవంతం

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల ప్రజలు అత్యవసర పనులకు హుజురాబాద్, కరీంనగర్ ఇతర ప్రాంతాలకు వెళ్ళడానికి ఉప్పల్ గ్రామ పరిధిలో ఉన్నటువంటి రైల్వే క్రాసింగ్ గేట్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో మాజీ ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ చొరవతో కమలాపూర్ మండల ఉప్పల్ రైల్వే ఆర్ఓబి మంజూరు అయింది. టెండర్ తీసుకున్న గుత్తేదారు పనులు ప్రారంభించే తరుణంలో ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా వల్ల ఆర్ఓబి పూర్తిగా ఆగిపోయింది. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కృషి పట్టుదలతో సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించడం జరిగింది. కానీ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గుత్తేదారు అయినందువల్ల ఇచ్చిన సమయంలో ఆర్ఓబిని పూర్తిచేయక పోగా ఆర్ఓబి టెండర్‌లో ఇచ్చిన విలువ కంటే ఖర్చు పెరిగిందని చేసిన పనికి రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో బిల్లులు ఇవ్వడం లేదని పనులను ఆపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి అప్పుడు ఉప్పల్ రైల్వే ఆర్ఓబి, ప్రజల ఇబ్బందులు మీకు కనబడలేదా మీ ప్రభుత్వం అధికారంలో ఉండగా మీరు ఎందుకు ఆర్ఓబి ని పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని అన్నారు. కేసీఆర్ గవర్నమెంట్ గ్రామపంచాయతీలను విస్మరించిందని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 15 ఫైనాన్స్ ద్వారానే గ్రామపంచాయతీలు అభివృద్ధి జరిగాయని అన్నారు.

# డ్రోన్ యంత్రంతో పురుగు మందు పిచికారి చేస్తే సమయం, ఖర్చు ఆదా... ఏడిఏ సునీత

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** రైతులు వరి పొలాల మీద డ్రోన్ యంత్రంతో పురుగుమందులు పిచికారి చేస్తే సమయంతో పాటు ఖర్చు ఆదా అవుతుందని ఏడిఏ సునీత అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామ రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన రైతుల సమక్షంలో డ్రోన్ యంత్రాన్ని వ్యవసాయ అధికారులు ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏడిఏ సునీత హాజరయ్యారు. జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఇఫ్కో సంస్థ కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా రైతుల సౌకర్యార్థం డ్రోన్ యంత్రాన్ని తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఏడిఏ సునీత, ఏవో గోవర్ధన్ రెడ్డిలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రోన్ యంత్రంతో పురుగు మందులు ఒకేసారి రైతులు పొలం మీద పిచికారి చేసినట్లయితే రైతుకు సమయం, ఖర్చు ఆదా అవుతాయని, పురుగుమందుల వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్ నివారించవచ్చునని అన్నారు. నానో ఎరువుల ద్వారా రైతులకు భూసారానికి పరిరక్షించడం జరుగుతుందని, అలాగే పంటల యొక్క నాణ్యత, దిగుబడి వృద్ధి



చెందుతాయని భారత ప్రభుత్వం వారు ఈ విషయాన్ని ధ్రువీకరించినట్లు రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సతీష్, తిరుపతి, లక్ష్మణ్, గ్రామ తాజా, మాజీ సర్పంచ్ మూగల పరశురాములు, మాజీ ఎంపిపి నేరేళ్ళ రాజమల్లు గౌడ్, సీడ్ ఆర్గనైజర్ ఏ. మల్లాగౌడ్, మండలంలోని వివిధ గ్రామాల ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడిగా రాజేందర్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జగ్గయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడిగా నరిగే రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిగేపల్లి గ్రామ గొర్రెల కాపరుల సహకార సంఘం ఎన్నికలు సోమవారం నిర్వహించగా ఎన్నికల అధికారిగా మంజుల పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడుగా నరిగే రాజేందర్, ఉపాధ్యక్షుడిగా జింకిరి రమేష్, కార్యదర్శిగా కంచ అరుణ్ కుమార్, డైరెక్టర్లుగా గోవిందా శ్రీను, జిట్టా మహేందర్, కంకట కోమల, నీల లస్మమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరిగే రాజేందర్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు. కురుమ సంఘం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సిఎం రేవంత్ రెడ్డి కురుమ సంఘం నాయకులకు సబ్సిడీలు కల్పించి గొర్ల పెంపకం దారులకు రుణాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జిగా తిప్పారపు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రానున్న కొద్ది రోజుల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల హడావిడి ఇప్పటికే మొదలైంది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధిష్టానం హుజురాబాద్ పట్టణానికి చెందిన తిప్పారపు సంపత్‌ను యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి పార ్లమెంట్ ఇంచార్జిగా నియమించారు. యూత్ కాంగ్రెస్‌లో క్రీయశీలకంగా చాలా కాలంగా పనిచేసిన సంపత్ యువతతో సత్స ంబందాలు కలిగిఉన్నాడు. రాజకీయ పరంగా మంచి వాక్ చాతుర్యం కల్గిన సంపత్‌ను నియమించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్బంగా సంపత్ విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ స్థాయిలో గ్రామాగ్రామాన యువజన కాంగ్రెస్ సభ్యులను, యవతి, యువకులను ఒక్కో గ్రామానికి వందమందిని తయారు చేసి, పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుందని, అన్ని వర్గాల యవతను కలుపుకుని ముందుకుసాగుతానని సంపత్ స్పష్టం చేసారు. గెలుపే లక్ష్యంగా శాస్త్రీయ కోణంలో గ్రామాలలో ప్రచారం చేస్తామని, సంపత్ అన్నారు. నాపై నమ్మకంతో పెద్దపల్లి ఇంచార్జి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డికి, రాష్ట్ర ఇంచార్జి సురభి దివేది రమేష్‌బాబుకు సంపత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## 21వ వార్డులో ఓటర్ వినియోగంపై

# మహిళలకు అవగాహన సదస్సు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో మహిళలకు మహాసభ ఓటర్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మహిళ సంఘాల సమస్యలపై వారికి వచ్చే రుణాల పై అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండి ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్వామి, అంగన్‌వాడీ టీచర్ కవిత, ఆర్‌పి షాహిన్, బిఎల్ఓ లత, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అంతర్గాం మండలం గోదావరి ఒడ్డున గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం పరిశీలించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి ఈ జాతరకు మూడు లక్షలకు పైగా భక్తులు వస్తారని, ఈ మేరకు పూర్తి సదుపాయాలు కల్పించాలని సూచించారు. గోలివాడ జాతర వద్ద నేల చదును పనులను ఆయన ప్రారంభించారు. అమ్మవార్ల గద్దెల సమీపంలో ఎన్టీపీసీ చేపడుతున్న ప్రహరీ నిర్మాణ సిమెంట్ స్తంభాలను తనే స్వయంగా బ్లేడ్ ట్రాక్టర్‌తో ఎమ్మెల్యే కూల్చివేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ ప్రహరీ గోడ నిర్మించడం సరైంది కాదని అన్నారు. దర్శనం కోసం వచ్చే వృద్ధులు, గర్భిణులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కలిగే విధంగా చేయాలని అన్నారు. జాతర ఏర్పాట్లకు సంబంధించి వివిధ అధికారులు ప్రభుత్వంతోపాటు ఎన్టీపీసీ పూర్తి సహకారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల తహశీల్దార్ రామోహన్ రావు, ఎంపిడిఓయాదగిరి, సమ్మిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ స్వరూప రాణి, సెక్రటరీ స్రవంతి తదితరులున్నారు.

## 7కు రాణా దివాస్ మార్పు



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 6న జరగాల్సిన రాణాదివాస్ కార్యక్రమాన్ని ఈ నెల 7 బుధవారం రోజుకు మార్చినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరవుతారని తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్ సారథ్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని వారి సమస్యలను, ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకుపోవచ్చని, సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రజలు గమనించి, మార్చిన సమయం రోజు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## విద్యార్థుల వసతి గృహాల్లోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారు

- ప్రభుత్వం మారిన విద్యార్థులపై ఆగని అరాచకాలు
- వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి - నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్ డిమాండ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్ మాట్లాడుతూ భువనగిరిలో పదవ తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని, విద్యార్థుల వసతి గృహాల్లోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారని, ఆటో డ్రైవర్లను వార్డెన్ వసతి గృహాల్లోకి ఎలా అనుమతించారని, పదే పదే ఫిర్యాదు చేసిన వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని, వసతి గృహాల్లో భద్రత విఫలం స్పష్టంగా కనిపిస్తుందని, దీనిపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నలు కురిపించారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు గడుస్తున్న విద్యా శాఖకు మంత్రి లేదని, ప్రభుత్వానికి విద్యా వ్యవస్థపై దీంతో ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని, రోడ్డు మీద ఫుడ్ స్టాల్ తొలగిస్తే వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థులు మరణిస్తే స్పందన లేదని, ఈ ఘటనను ఏబివిపి తీవ్రంగా ఖండిస్తుందని, మరణించిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ మంత్రులని, ఎమ్మెల్యేను ఎలా అయితే అడ్డుకున్నామో ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తే ఈ ప్రభుత్వం మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూడా ఆ పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. వెంటనే ఈ ఘటనపై విచారణ జరిపి, నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల వసతి గృహాల్లో కఠిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోస్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీపతి సాయి తేజ, జిల్లా ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ ఒమేష్, నగర కార్యదర్శి అజయ్, నాయకులు అజయ్, రాము, సాయి తేజ తదితరులున్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘం నేతలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంను యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆసరి బాలరాజ్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్‌లు కరీంనగర్ పట్టణంలోని ఎమ్మెల్యే సత్యం స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

- కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి దాసరి ఉషా - బీఎస్పీ పెద్దపల్లి నియోజక వర్గ ఈసీ సమావేశం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్‌పి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి దాసరి ఉషా పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజక వర్గ బిఎస్‌పి అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఈసి సమావేశం పెద్దపల్లిలోని బిఎస్‌పి కార్యాలయంలో సోమవారం జరిగింది. పెద్దపల్లి నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లడానికి, మండల కమిటీ, మహిళా కమిటీ, పట్టణ కమిటీ, సెక్టార్ కమిటీ, బూత్ కమిటీ, బివిఎఫ్ కమిటీ, సోషల్ మీడియా కమిటీ నిర్మాణంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ బిఎస్‌పి ఇన్‌ఛార్జి దాసరి ఉషా నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ పేగ నరేష్, జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి కాంతయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క తిరుపతి, జిల్లా ఈసి చిప్పకుర్తి శంకర్, నియోజక వర్గ మహిళా కన్వీనర్ ఆముదాల అరుణ, జూలపల్లి మండల అధ్యక్షులు సీపల్లి కొమురయ్య, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు రామిళ్ల శారద, సుల్తానాబాద్ మండల ఉపాధ్యక్షులు కొల్లూరి నర్సయ్య, ఎలిగేడు సెక్టార్ అధ్యక్షులు బొమ్మ ఓం ప్రకాష్, నాయకులు బొంకూరి సాగర్ తదితరులున్నారు.


## బోర్ మోటార్‌ను ప్రారంభించిన ఎంపిపి పడగల మానస



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన చౌడమ్మ దేవాలయం వద్ద మండల పరిషత్ నిధుల నుంచి వేసిన బోర్ మోటార్‌ను ఎంపిపి పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రెండు లక్షల రూపాయలు బోర్ కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామస్తులు బోర్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కుంటయ్య, బిఆర్ఎస్ నాయకులు కుర్మ రాజయ్య, శవనపల్లి బాలయ్య, పెంటల కనకయ్య, బోటుక ఎల్లం, రేగుల శ్రీనివాస్, జీల కొమురయ్య, బాలసాని వెంకటేష్, బోనగాని శ్రీనివాస్, అంచ మల్లారెడ్డి, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల అవగాహన

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో కళాకారులు పాటల రూపంలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ రాజనర్సు బృందం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను, ఆడ పిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అంటూ బేటీ బచావో బేటీ పడావో పై పాటల రూపంలో ప్రజలకు కళాకారులు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడవాలని, తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని వివరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాకారులు ఈదునూరి పద్మ, కొండ్ర వెంకటేశ్వర్లు, ఇల్లందుల మల్లేష్, జిన్న రమ, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, ప్రజలు పాల్గొన్నారు.



## నూతన షవల్స్ యంత్రాలను ప్రారంభించిన జీఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా కృషి భవన్ ఇంటర్నల్ పార్కింగ్ యార్డ్‌లో రెండు నూతన షవల్స్ యంత్రాలను ఏరియా జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. టాటా హిటాచి కంపెనీ ద్వారా ఒక్కొక్కటి 4.63 కోట్ల వ్యయంతో 6.5 క్యూబిక్ మీటర్ల బకెట్ సామర్థ్యంతో అధునాతనమైన రక్షణ హంగులతో కొనుగోలు చేసిన రెండు షావల్ యంత్రాలకు ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, నర్మద, సింధుగా నామకరణం చేసి ఓసిపి 3 ప్రాజెక్టుకు అందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ యంత్రాల సామర్థ్యాన్ని వినియోగించుకుంటూ, పూర్తి పని గంటలు రక్షణతోకూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ జీగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్‌ఓటుజీఎం బచ్చ రవీందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, గని మేనేజర్ భారత్ కుమార్, బేస్ వర్క్‌షాప్ ఎస్ఇ రామకృష్ణ, షవల్స్ సెక్షన్ ఇన్‌ఛార్జి జనార్దన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారి సురేందర్, ఓసిపి 3 సెక్రటరీ రాజయ్య, టాటా హిటాచి మేనేజర్ శేఖర్ రావు, కమిన్స్ మేనేజర్ సంతోష్ రావత్, ఇతర ఓసిపి 3 అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 7న నర్సింగ్ విదేశీ ఉద్యోగ నియామకాలపై అవగాహన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జర్మనీ నర్సింగ్ విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి టామ్ కాం ద్వారా ఫిబ్రవరి 7న ఉదయం 10.30గంటలకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉపాధి అధికారి వై.తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నర్సింగ్ అభ్యర్థులు సెల్ నెంబర్ 9908830438 నందు సంప్రదించాలని, లేదా టామ్ కాం యాప్‌తో నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్ట్‌లను కేంద్రానికి అప్పగించే కుట్ర చేస్తుంది

**– రూ.2లక్షల రైతు రుణ మాఫీ మరిచిన సిఎం రేవంత్ రెడ్డి**

**– మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రాజెక్ట్‌లను కేంద్రానికి అప్పగించే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ రేవంత్ సర్కార్‌పై విమర్శల దాడి చేశారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని రెడ్డి పంక్షన్ హాల్‌లో సోమవారం మాజీ ఎమ్మెల్యే దాసరి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన వారు మాట్లాడారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా దిశా నిర్దేశం చేశారు. నీటి వనరుల విభజనపై కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరమని అన్నారు. తెలంగాణలో నాగార్జున సాగర్, ఆంధ్రాలో శ్రీశైలం ప్రాజెక్ట్‌లున్నాయని, మన రాష్ట్ర నీటి వాటా కోసం గట్టిగా మాట్లాడామని గుర్తు చేశారు. ఆంధ్ర, తెలంగాణ అధికారులు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి వెళ్లి ప్రాజెక్ట్‌లను కేంద్రానికి అప్పగించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ఒక వర్గం మీడియా బిఆర్ఎస్‌పై అక్కసు వెళ్లగక్కడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ వ్యతిరేక మీడియా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలన ఎందుకు బయట పెట్టడం లేదని



ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో వాలాలు రోడ్డు పడ్డారని వాపోయారు. ఆటోలు నడవక అప్పుల పాలై ప్రజా భవన్ ముందు ఆటో తగలబెడితే మీడియా మిన్నకుండి పోయిందని అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలను సమీక్షించి ముందుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపించాలని కోరారు. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్ మాట్లాడుతూ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల కలిసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ క్రియాశీల సభ్యుడు బస్వపత్రి సంతోష్ రోడ్డు ప్రమాదలో మరణించగా, వారి కుటుంబానికి 2లక్షల ప్రమాద బీమా చెక్‌ను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అందించారు. సమావేశంలో టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేష్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, సీనియర్ నాయకులు నల్ల మనోహార్ రెడ్డి, ఎంపిపిలు పొన్నమనేని బాలాజీ రావు, బండారి స్రవంతి శ్రీనివాస్, నూనేటి సంపత్, కూనారపు రేణుకా దేవి, కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి, తానిపర్తి స్రవంతి మోహన్ రావు, జడ్పిటిసి గంట రాములు, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సమితి మండల కో ఆర్డినేటర్లు, ఎఎంసి, పిఎసిఎస్ చైర్మన్‌లు, వైస్ ఎంపిపిలు, వైస్ చైర్మన్‌లు, పట్టణాధ్యక్షులు, ఎంపిటిసిలు, కౌన్సెలర్లు, కో ఆప్షన్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసిన నాగారం వాసులు

**–మాఘ అమావాస్య జాతరకు ఆహ్వానం**

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఈ నెల 9న జరిగే మాఘ అమావాస్య జాతరకు రావాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను గ్రామస్తులు కోరారు. సోమవారం తన నివాసంలో కలిసిన స్థానికులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేదనీ, గ్రామ శివారులో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదనీ, దానిని పూర్తిగా మరమ్మతులు చేసి తారు రోడ్డు వేయాలని కోరారు. గ్రామంలో రైతుల కోసం ఎరువుల గోదాం నిర్మాణం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈవిషయమై ఆది శ్రీనివాస్ సానుకులంగా స్పందించినట్లు దుంపేట రాజు,నాగభూషణం, భాస్కర్‌రావు, సైండ్ల రవి, వెంకటేశం,మధులు తెలిపారు.

## సుద్దాలలో గోరుముద్దకు విరాళాలు..

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో గోరుముద్ద కార్యక్రమానికి దాతళలు విరాళాలు అందజేశారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్ర కాలం అల్పాహారం ఏర్పాటు చేయడం కోసం గ్రామస్తులు ముందుకు వచ్చారు. అందులో భాగంగా ఉప్పుల హనుమయ్య జ్ఞాపకార్థం ఉప్పుల శంకర్ రూ.5 వేలు, అదేవిధంగా ఉప్పుల అంజనేయులు రూ.3 వేల నగదును పాఠశాల హెచ్ఎం మంజులాదేవిలకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాల పేరు తీసుకరావాలన్నారు. మరింతా మంది దాతలు ముందుకు వచ్చి, గోరుముద్దకు విరాళాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి విద్యుత్ పథకానికి వివరాలు ఇవ్వండి

**చిగురుమామిడి, ప్రభాతవార్త;** చిగురుమామిడి మండలంలోని విద్యుత్ వినియోగ దారులకు ప్రభుత్వం త్వరలో అందించే గృహజ్యోతి విద్యుత్ పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందుటకు గాను కావల్సిన వివరాలను తెలపాలని మండల విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులు మంగళవారం రోజు నుండి మీ ఇంటి వద్దకు వచ్చి బిల్లింగ్ తీసుకునే మీటర్ రీడరుకు మీ యెక్క రేషన్ కార్డు (బియ్యం కార్డు) తో బాటుగా ఆధార్ కార్డులను చూపించి మీ యొక్క మీటర్ సర్వీస్ నెంబర్‌కు అనుసంధానం చేయుటకు సహకరించి ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందాలని చిగురుమామిడి మండల విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ పథకానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లు అయితే అదే సమయంలో నివృత్తి చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

**– మేనిఫోస్టోలో చేర్చిన ప్రతి హామీని అమలు చేస్తాం**

**– ప్రభుత్వ విప్, శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్**

**– 77 మంది లబ్ధిదారులకు చెక్కుల అందజేత**

వేములవాడ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేసే పార్టీ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో వేములవాడ పట్టణం, అర్బన్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మేనిఫోస్టోలో చేర్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తామని, ఆరు గ్యారెంటీలలో భాగంగా, ఇప్పటికే రెండింటిని అమలు చేశామని, రానున్న రోజుల్లో అన్నింటిని అమలు చేస్తామని, దీనిపై ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఆలయ అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తిగా ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన విటిఎడిఎ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, హెచ్ఎండిఎ ద్వారా గతంలో



మంజూరైన రూ.30 కోట్ల నిధులలో నుంచి రూ.20 కోట్లు తిరిగి వెళ్లిపోతే, సిఎంతో మాట్లాడి మళ్లీ రూ.20 కోట్లను తిరిగి తెప్పించడం జరిగిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో వేములవాడ రాజన్న ఆలయాన్ని, పట్టణాన్ని, నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, వంగల శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్ తదితరులున్నారు.

## సింగల్ విండో చైర్మన్‌పై కలెక్టర్‌కు, డిసిఓకు ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం సింగల్ విండో కార్యాలయంలో జరిగిన అక్రమాలు, సంస్థ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డిపై కలెక్టర్‌కు, డిసిఓకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య సోమవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గత మూడు ఏళ్లుగా సుతిలి కొనుగోలు పేరిట కోట్లాది రూపాయల కుంభ కోణం జరిగినట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని, ముత్తారం సహకార సంఘం నుంచి సరఫరా అయిన ఎరువులను, పురుగుల మందులను, ప్రైవేట్ వ్యాపారులకు అక్రమంగా అమ్ముకొని రైతుల పేరిట తప్పుడు బిల్లులు సృష్టించారని వారికి వివరించారు. అదేవిధంగా సహకార సంఘం నుంచి లోను తీసుకుంటే ప్రతి ఒక్క సభ్యుని చేత ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన ఇన్సూరెన్స్‌లో తప్పనిసరిగా పాలసీ చేయాలని బలవంతం చేసి 20వేల నుంచి 50వేల వరకు ఇన్సూరెన్స్ డబ్బులు వసూలు చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని, ఆ ఇన్సూరెన్స్ కంపెనీలో చైర్మన్ అతని భార్య, కొడుకు ఏజంట్‌గా పని చేస్తున్నారని, పదవీని అడ్డు పెట్టుకొని అక్రమంగా సంపాదన చేసిన చైర్మన్‌పై విచారణ జరిపించాలని ఫిర్యాదు పేర్కొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి టీమ్‌కు జిల్లా కలెక్టర్ అభినందన

వేములవాడ, ప్రభాతవార్త.

రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని విభాగాల మెరుగైన నిర్వహణకు గాను వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికేట్ పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఫార్మసీ, ఓపిడి, అడ్మిన్, రేడియాలజీ, ఎమర్జెన్సీ, ఆక్సిలరీ సర్వీసెస్, ఐపిడి, ఓటి, ల్యాబ్, మెటర్నిటి వార్డులలో అందిస్తున్న సేవలకు గాను ఎన్ క్వాస్ సర్టిఫికేషన్, లేబర్ రూమ్ మెరుగైన నిర్వహణకు గాను లక్ష్య ప్రోగ్రాంలో భాగంగా సర్టిఫికేషన్‌ను, అలాగే పీడియాట్రిక్ విభాగంలో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు గాను ముస్కాన్ సర్టిఫికేషన్‌ను వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి కైవసం చేసుకుంది. అవార్డు మీ బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఆర్.మహేష్ రావు, డాక్టర్లు అనిల్, సంతోష్ చారి, సిబ్బంది పాల్గొన్నారు.



# బస్సులో భరోసా కార్యక్రమంతో మహిళలకు, ప్రయాణికులకు భరోసా

## – ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త.**
బస్‌లో భరోసా ఫేజ్ 2 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 74 ఆర్టీసీ బస్సులలో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను సోమ వారం వేములవాడ పట్టణం తిప్పాపూర్ బస్టాండ్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ప్రారంభించారు. జిల్లాలో బస్‌లలో ప్రయాణిస్తున్న మహిళలకు బస్‌లో భరోసా కార్యక్రమం ద్వారా రెండు ఫేజ్‌లలో 145 బస్సులలో సిసి కెమరాలు అమర్చి, వారి భద్రతకు భరోసాగా నిలుస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వ విప్ అభి నందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలు, విద్యార్థులు, ప్రయాణికుల రక్షణార్థం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ఆర్టీసీ బస్సులలో సిసి కెమరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వల్ల బస్సులలో రద్దీ పెరగడం వల్ల ఆకతాయిల నుంచి, పోకిరీల నుంచి, దొంగల నుంచి రక్షణ కల్పించడంలో భాగంగా బస్‌లో భరోసా కార్యక్రమం ఏర్పాటు చేసిన సిసి కెమరాలు కీలకంగా వ్యవహరిస్తాయని అన్నారు. మహిళలు, ప్రయాణికులు, సురక్షితంగా, పూర్తి రక్షణతో ఏ సమయంలోనైనా ప్రయాణించేందుకు బస్‌లో భరోసా కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, ఉద్యోగం చేసే వారు, గృహిణులు, తమ తమ పనుల కోసం ఎక్కువగా బస్సులలో విద్యార్థినీలు, పాఠశాల బస్సులలో అత్యవసర సమయాల్లో, రాత్రి, పగటి పూట ప్రయాణాల్లో ప్రయాణించే వారి భద్రతకు భరోసా కల్పించేందుకు అధునిక సాంతికేతను ఉపయోగిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా మహిళల రక్షణకై జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్‌టిసి బస్సులలో రెండు దశలలో 145 సిసి కెమరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆర్‌టిసి బస్సులలో ఏర్పాటు చేసి సిసి కెమరాలు డిపో కార్యాలయానికి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేయడం జరిగిందని అన్నారు. శివరాత్రి పండుగ దృష్టిలో ఉంచుకొని వేములవాడకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక సమస్యలు తలెత్తకుండా ఉన్న ట్రాఫిక్ సిబ్బందికి అదనపు సిబ్బంది వేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువ ఉన్నందున ప్రభుత్వ విప్, జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి ఏఏ ప్రాంతాల్లో ట్రాఫిక్ సగ్నిల్స్ ఏర్పాటు చేయవచ్చో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్, డిపో మెనేజర్ మురళీకృష్ణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవీ నియోజక వర్గ ప్రజలకు అంకితం

## – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి, ప్రభాతవార్త.**
వేములవాడ నియోజక వర్గ ప్రజలకు తన ఎమ్మెల్యే పదవీని అంకితం చేస్తున్నానని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం లింగంపేట, కిష్టంపేట, రాంరావుపల్లి గ్రామాల్లో సోమవారం కృతజ్ఞత ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ధన బలానికి, ప్రజాబలానికి మధ్య ఎన్నికలు జరిగాయని, అయినప్పటికీ ఎన్నికల్లో ప్రజా బలాన్నే ప్రజలు గెలిపించారని అన్నారు. ఎన్నికల్లో మన పార్టీ కార్యకర్తలను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసినప్పటికీ ధైర్యంగా ముందుకు వెళ్లిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎమ్మెల్యే పదవీని నియోజక వర్గ ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. లింగంపేట గ్రామంలో 5లక్షల రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ, మున్నూరు కాపు, ముదిరాజ్, ఎసీ ్స కాలనీలో బోరు మోటార్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు బండారి శేఖర్, ఇందూరి రాజిరెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, ఇందూరి రాజిరెడ్డి, గోపి, రంజిత్, శ్రీనివాస్ రెడ్డి, అజయ్, నాగిరెడ్డితోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం భక్తజన సంద్రం

## – మేడారం జాతర ఉండటంతో భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు

## – భర్తీల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు

**వేములవాడ, ప్రభాతవార్త.** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో జనసంద్రంగా మారింది. ఈ నెలలో మేడారం జాతర ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో అభిషేకాలు రద్దు చేశారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు 5గంటల సమయం పట్టింది. భక్తుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం నిండి పోయింది. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామి వారిని దర్శించు కున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# ఆర్యక్షత్రియ యువ సంఘం కార్యవర్గం ఎన్నిక

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ ఆర్య క్షత్రియ యువజన సంఘ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. యువజన సంఘం అధ్యక్షులుగా పకిడే మల్లేశం, ఉపాధ్యక్షులుగా కుసుంబ లింబాద్రి, కోశాధికారిగా లింగంపల్లి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కుసుంబ కిషన్, సలహాదారుడుగా లకోట స్వదేశ్‌లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని బిజెపి సీనియర్ నాయకులు మోకిలే విజయేందర్ అభినందించారు.

# వేములవాడ వార్త

# 'వార్త' కథనానికి స్పందన

## – డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన అధికారులు

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక కర్ణంకుంట ప్రాంతంలో జనావాసాల మధ్య గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో దుర్వాసనతోపాటు చెత్తను కాల్చిన పొగ రావడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ నెల 5వ తేదీన 'వార్త' దినపత్రిక కరీంనగర్ ఎడిషన్‌లో జనావాసాల్లో డంపింగ్ యార్డ్... దుర్వాసన వెదజల్లుతున్న వైనం... అనే వార్త కథనం ప్రచూరణ కావడంతో స్పందించిన ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి డంపింగ్ యార్డ్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుతం చందుర్తి మండల కేంద్రంలో కర్ణంకుంట ప్రాంతంలో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్‌ను గ్రామ పంచాయతీ వారు ఊరికి దూరంగా ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తూ అక్కడే డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న డంపింగ్ యార్డ్‌లో చెత్తను కాల్చకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. డంపింగ్ యార్డ్ ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా చర్యలు చేపడుతామని అన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం

## – టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ గౌడ్



చందుర్తి, ప్రభాతవార్త. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టిఆర్‌టిఎఫ్ పోరాటం చేస్తుందని టిఆర్‌టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం చందుర్తి మండలం జోగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో టిఆర్‌టిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం బకాయిగా ఉన్న 3 డిఎలను చెల్లించి, పిఆర్‌సి ప్రకటించాలని అన్నారు. భద్రత లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. 317 ఉపాధ్యాయులకు బదిలీలలో స్థానికతకు అవకాశం ఇవ్వాలని అన్నారు. 2003 డిఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు అమలు పరిచి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అన్నారు. పండిత, పిఈటిల సమస్యను ప్రభుత్వం జోక్యం చేసుకొని త్వరగా పరిష్కరించాలని అన్నారు. కెజిబివి సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కటకం రవి కుమార్, టిఆర్‌టిఎఫ్ బాధ్యులు పోతుగంటి రమేష్, లక్కే లక్ష్మిరాజం, రమేష్, ఖదీర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పదవీ గండం తప్పదా..!

**- క్యాంపులో ఉన్న 9మంది కౌన్సిలర్లు**

*మంథని - ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బిఆర్ఎస్ పాలనలోఉన్న మున్సిపాలిటిలు కార్పొరేషన్లు ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లిపోతున్నాయి. దీనిలో భాగంగానే పెద్దపల్లి జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు ఒక్క కార్పొరేషన్ ఉండగా దానిలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ హస్తగతం కాగా తాజా మంథని మున్సిపాలిటి కూడ కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లే అవకాశం ఉంది. మంథని మున్సిపాలిటీలో 13మంది కౌన్సిలర్లు ఉండగా 11మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉండగా 2 కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో 7బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆపార్టీకి రాజీనామా చేసి మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న పుట్ట శైలజపైన అవిశ్వాసం ప్రకటిస్తూ ఈనెల 1వ తేదీన జిల్లా కలెక్టర్‌కు 9మంది కౌన్సిలర్లు అవిశ్వాస నోటీసును అందించారు. ఈ నోటీసుపైన ఈనెల 16వ తేదీన కలెక్టర్ అవిశ్వాసంపైన ప్రత్యేక సమావేశం




ఏర్పాటు చేశారు. కాగా 9మంది కౌన్సిలర్లు క్యాంపులో ఉండటంతో ఈనెల 16న జరిగే అవిశ్వాసం ప్రత్యేక సమావేశంలో చైర్‌పర్సన్ పుట్ట శైలజ పైన పెట్టిన అవిశ్వాసం నెగ్గె అవకాశం ఉంది. దీనితో నాలుగు సంవత్సరాలకే పుట్ట శైలజకు పదవీగండం తప్పటం లేదు. ఇదిలా ఉండగా తాము గెలిపించిన కౌన్సిలర్లు తమ పైన అవిశ్వాసం పెట్టి పదవినుండి తొలగించటాన్ని అవమానంగా మునిసపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ భావిస్తే అవిశ్వాసానికి ముందే స్వచ్ఛందంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైన ఈనెల 16వ తేదీన మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ రాజకీయ భవితవ్యం తేలనున్నది.

# మంథని వార్త

## అభివృద్ధిలో అందర్నీ బాగా స్వాములను చేయాలి ఎంపీపీ స్రవంతి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు గ్రామాల అభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించేందకు కృషి చేయాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్




కార్యాలయంలో ఎంపీపీ స్రవంతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అందాలంటే అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్పంచుల పదవీకాలం ముగిసినందున స్పెషల్ ఆఫీసర్స్ ప్రతి గ్రామంలో ప్రజలకు ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ ధూళికట్ట గ్రామంలోని ముస్లిం స్మశాన వాటికలో వాటికలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నామని దృష్టికి తీసుకురాగా గ్రామపంచాయతీ స్థలం ఇస్తే ట్రాన్స్ఫార్మర్ మారుస్తామని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,తహసీల్దార్ స్వర్ణలతో పాటు అన్ని శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా-రాస్తారోకో

**సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**రోడ్డుపై బైఠాయించిన నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసగా మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిలోని అమరవీరుల స్థూపం ఎదుట సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి రోడ్డుపై బైఠాయించారు. మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు రోడ్డుపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవికి సీఎం రేవంత్‌రెడ్డి తగదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి హుందాతనాన్ని మరిచి వీధి రౌడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు మాట్లాడితే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తిలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల,పట్టణ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేని వెంకటి సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, లింగపురం మాజీ సర్పంచ్ మోతె రాజిరెడ్డి, జిల్లా కో- ఆప్షన్ సభ్యుడు అహ్మద్, రాజేందర్, సుతారి సంపూర్ణ, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, గోగు లింగం యాదవ్, కమ్మరి రాజారాం, పాపగారి శ్రీనివాస్. వహీద్, శనిగరం ఆనందం, ఎగదండి స్వామి, బాల్‌కిషన్‌రావు, నర్సింగరావు, రాగిశెట్టి నారాయణ, బార ధన్‌రాజులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## సమ్మక్క సారలమ్మ జాతర టెండర్కు వేలం పాట

*జూలపల్లి,ప్రభాతవార్త :*

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన సమ్మక్క సారలమ్మ జాతర లో కొబ్బరికాయలు,కిరాణా దుకాణాలు పెట్టుకొను కొరకు,శీతల పానీయాలు,కోళ్లు అమ్ముకొనుట కొరకు,సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ వారు వేలం పాటలు నిర్వహించగా 70 వేల రూపాయల ఆదాయం వచ్చినట్లు కమిటీ అధ్యక్షులు పసునూటి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు గ్రామప్రజలు దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

**రాష్ట్ర స్థాయిలో మల్టిపుల్ అగ్రికల్చర్ మిషన్ ప్రాజెక్టు ఎంపిక**

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

ప్రేరణ మనక్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2022-23 సంవత్సర కార్యక్రమానికి గాను తెలంగాణ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో 1666 ప్రాజెక్టులు ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయడం జరిగింది. ఇందులో ఉత్తమమైన 156 ప్రాజెక్టులను ఎంపిక చేసి, ఎంపిక కాబడిన విద్యార్థి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో ప్రోత్సాహకంగా 10,000 రూపాయలను జమ చేయడం జరిగింది. జిల్లాస్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల నుండి ఫిబ్రవరి 1, 2 తేదీలలో మూల్యాంకనం చేయగా వాటిలో 15 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు విద్యాశాఖ తెలిపింది. ఇందులో భాగంగా హుస్నాబాద్ సెయింట్ జోసెఫ్ స్కూల్‌కు చెందిన విద్యార్థి పి నవ్యశ్రీ రూపొందించిన మల్టిపుల్ అగ్రికల్చర్ మిషన్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు స్కూల్ ఫాదర్ ఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ విద్యార్థులు వినూత్న ఆలోచనలను కలిగి ఉండాలని, సైన్స్ కార్య కలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయిలో కూడా ప్రతిభ చూపాలని విద్యార్థిని నవ్యశ్రీని అభినందించి సత్కరించారు. సైన్స్ బోదించే ఉపాధ్యాయుల కృషిని కూడా ఫాదర్ విజయ్ కుమార్‌రెడ్డి అభినందించారు. తమ పాఠశాల నుండి విద్యార్థి అద్భుత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో ప్రాజెక్టు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కుష్టి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

కుష్టి వ్యాధిని ముందుగానే గుర్తించి మందులను వాడితే నయమవుతుందని వ్యాధి వచ్చిందని ఎవరు భయపడవలసిన అవసరం లేదని జిల్లా డిపిఎమ్ఓ ప్రకాష్‌రావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ జెడ్పిహెచ్ఎస్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు కుష్టి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీరంలో మొద్దు బారిన మచ్చలు స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కుష్టి వ్యాధి నిర్మూలన కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని ప్రజలు అవగాహన కల్పించుకోని కుష్టి వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గాంధీ వర్ధంతి నుండి ఫిబ్రవరి 15 వరకు గ్రామాల్లో కుష్టి వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వ్యాధి సోకిన వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరిదేవి,హెచ్ఎంలు నరేంద్రచారి, సంతోష్‌రెడ్డి,ఎంఎల్‌హెచ్‌పి వినయ్,ఏఎన్ఎం జ్యోశన,ఆశలు పాల్గొన్నారు.



# ప్రజలందరికి అందుబాటులో వైద్య సేవలు

**- 37.5 కోట్లతో ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమిపూజ**

**- ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు సిద్దంగా ఉందని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 37.5 కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఆద్వర్యంలో అన్ని శాఖల అభివృద్ధికి ప్రణాళికలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. చొప్పదండిలో నిర్మించే ఈ 100 పడకల ఆసుపత్రి జిల్లా అసుపత్రిగా మారుతుందని తెలిపారు. చొప్పదండి పట్టణంతోపాటు జిల్లా ప్రజలకు ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీఠ వేస్తుందని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పోరేటుకు దీటుగా వైద్య సదుపాయాలు ఉంటున్నాయని దీనిని ప్రజలు వినియోగించుకుని ఆరోగ్య తెలంగాణాను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనులు అతి తొందరగానే ప్రారంభం ఆవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా ఆసుపత్రి సమన్వయ అధికారి డా. క్రిష్ణప్రసాద్, ఇఇ రవీందర్, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, వైస్ ఎంపిపి మునిగాల విజయల లక్ష్మి చందుగౌడ్, మండల తహసీల్దార్ జక్కని నరేందర్, ఎంపిడిఒ స్వరూప, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాడూరి శ్రీనివాస్, కొత్తూరి మహేష్, మహేశుని సంధ్య మల్లేశం, బిజిలి అనిత, నలుమాచు జ్యోతి రామకృష్ణ, రాజన్నల ప్రణీత రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కిసాన్ సెల్ అద్యక్షులు పురం రాజేశం, జిల్లా బిసి సెల్ అద్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, ఎంపిటిసిలు కూకట్ల తిరుపతి, కట్టెకొల తార లక్ష్మణ్, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావుర ంరాములు, నిజానపురం చందు, పెద్ది రాజేందర్, కొత్తూరి మహేష్, మునిగాల రాజేందర్, గోల్లె సంపత్, పెరుమాండ్ల రవి, జక్కన్న, వెల్మ తిరుపతి రెడ్డి, కొలపురి శ్రీకాంత్, పెరుక శ్రీనివాస్, ఎల్లాల అధిరెడ్డి, జక్కుల అనిల్‌కుమార్, మచ్చ రమేష్, నల్లాల అఖిల్, కూకట్ల రాజేష్, సత్తు శ్రీనివాస్, సంబోజి సునిల్, కునమల్ల రాజశేఖర్, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, గోస్కుల కొంరెల్లి, లక్ష్మణ్, బండారి వినోద్, బండారి రాజేష్, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆ పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులంతా పూర్వ విద్యార్థుల సమ్మేళానాన్ని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆనాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు నసిరోద్దిన్, లక్ష్మినర్సయ్య ఉపాధ్యాయులను విద్యార్థులందరూ ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఆనాడు ఉపాధ్యాయులు ఈ విద్యార్థులకు అందించిన విద్యా సేవలను వారు కొనియాడారు. మృతిచెందిన గురువులను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారు. విద్యార్థులందరూ సుదీర్ఘకాలం తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడంతో వారిలో ఆనందోత్సవాలు వెల్లివిరిసాయి. విద్యార్థులంతా ఏఏ స్థాయిలో ఉన్నారో, ఒక్కరికొక్కరు పరిచయం చేసుకుంటూ గత జ్ఞాపకలను నేమరువేసుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాలకు విద్యార్థులందరూ బిరువాను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కుక్కల గంగయ్య, కాటం శ్రీనివాస్, కుక్కల రాజయ్య, చాతర్ల నర్సయ్య, తమ్మడి లక్ష్మణ్, అప్పిడి రాజిరెడ్డి, గౌరు ప్రమీల, దామెర లత, మూట జయంతి, తదతరులతోపాటు పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

## విద్యార్థులను విజ్ఞాన వంతులుగా చేయడమే సిద్దార్థ లక్ష్యం

**- విద్యా సంస్థల చైర్మెన్ దాసరి శ్రీపాల్ రెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త:

నేటి అదునిక సాంకేతిక కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులను సంపూర్ణ విజ్ఞాన వంతులుగా తీర్చిదద్దడమే తమ సిద్దార్థ విద్యా సంస్థల లక్ష్యమని సిద్దార్థ విద్యా సంస్థల చైర్మెన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో అకాడామిక్ ఎక్స్‌పో ప్రదర్శన నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలను అయన పరిశీలించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులలో అంతర్గతంగా దాగిఉన్న విజ్ఞాన బహిర్గతం అవుతుందని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ప్రతి అంశం పట్ల విద్యార్థికి సంపూర్ణ అవగాహాన ఉన్నప్పుడే పరిపక్వత కలుగుతుందని తెలిపారు. తమ విద్యా సంస్థలలో ప్రతియేటా చివరిలో అకాడామిక్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు అంకిత బావంతో విద్యను అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కో ఆర్డినేటర్ ఉపాధ్యాయ సిబ్బంది పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 14న సాముహిక అక్షరాబ్యాసాలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఈనెల 14న సామూహిక అక్షరాబ్యాసాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చాకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు తెలిపారు. ఈనెల 14న అమ్మవారి మూలనక్షత్రం ఉన్నందున వసంత పంచమి వేడుకల సందర్బంగా అక్షరాబ్యాసాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వసంత పంచమి రోజున ఉదయం నుండి ఆలయంలో అక్షరాబ్యాసాలతోపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



## లారీ డ్రైవర్‌కు సంవత్సరం జైలు శిక్ష, జరిమానా

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం తాండూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ జవాజి ఆనంద రావుకు సిరిసిల్ల కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు 1200 రూపాయల జరిమానా విధించి, కరీంనగర్ జైలుకు తరలించడం జరిగిందని ఎస్ఐ ఎస్.రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 27, 2016న ఎండి.ఆసిఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డిపేటకు చెందిన ఎండి.ఆసిఫ్‌తోపాటు దాయి భాస్కర్ (26) ద్విచక్ర వాహనంపై వస్తుండగా, ఆసిఫ్ ద్విచక్ర వాహనాన్ని నడుపుతుండగా, భాస్కర్ వెనుక కూర్చున్నాడని, ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ వద్ద రోడ్డుపై వెనుకాల నుంచి లారీ డ్రైవర్ జవాజి ఆనంద రావు అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి, వెనుక నుంచి ఢీకొట్టడంతో వెనుక కూర్చుకున్న దాయి భాస్కర్‌కు తీవ్ర గాయాలై మృతి చెందాడని ఆసిఫ్ గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కోర్టులో ఈ కేసు విచారణలో కొనసాగుతుండగా, ఈ మేరకు నేరం రుజువు కావడంతో జవాజి ఆనంద రావుకు ఈ శిక్షను విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందని ఎస్ఐ వివరించారు.

## బిరుదు కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నేతలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సోమవారం ఆకస్మికంగా మృతి చెందడంతో పలువురు నేతలు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతోపాటు ఎమ్మెల్సీ తానిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ నాయకుడు చిరుమల్ల రాకేష్ కుమార్, డిసిపి బారీ, సిఐ జగదీష్‌లతోపాటు పలువురు పలు రాజకీయ ప్రముఖులు, మాజీ ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు బిరుదు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం బిరుదు రాజమల్లు భార్య సుశీల, కుమారుడు బిరుదు కృష్ణ, కోడలు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత, కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విద్యార్థులు పఠానశక్తిని పెంపొందించుకోవాలి..

**-పాఠశాల గ్రంథాలయంకు పుస్తకాల వితరణ**

**-డీపీఆర్వో మామిండ్ల దశరథం**

కోనరవావుపేట,ప్రభాతవార్త:




విద్యార్థులకు పఠానశక్తిని పెంపొందించుకున్నప్పుడే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని డీపీఆర్వో మామిండ్ల దశరథం అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన చిన్ననాటి స్నేహితులతో కలిసి రూ. 5 వేల పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకుకోని, ఈ స్థాయిలో నిలిచాననీ అన్నారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకోని చదువుకున్నప్పుడే ఉన్నతస్థాయిలో నిలిస్తారని అన్నారు. తాను చదువుకున్న పాఠశాలకు ఎప్పుడైనా తన వంతు అభివృద్ధిలో పాలు పంచుకుంటానని అన్నారు. వచ్చే పదోతరగతి పరీక్షలో ప్రతిభ కనబరి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.3016లు, 2016లు,1016లు నగదుతో పాటు మెమొంటో అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ శంకర్, సంతోష్,తిరుపతి, సుద్దాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# అర్జీల సకాలంలో పరిష్కరించాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 36 దరఖాస్తులను కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలలోని వివిధ గ్రామాల నుండి సమస్యలు పరిష్కరం కోసం కలెక్టరేట్ వరకు వచ్చి దరఖస్తు చేసుకున్నా వారి సమస్యలు పరిష్కరం దిశగా అధికారులు పని చేయాలని అన్నారు. సమస్యల పరిష్కరంలో గల కారణాలు దరఖాస్తు దారుడికి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పి సిఈవో గౌతం రెడ్డి, వేములవాడ అర్డివో మధుసుధన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాధక ద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** మాధక ద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాయ్యం కావాలని వేములవాడ ఎమ్మేల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని రాజీవ్ నగర్‌లోని బస్తి దవాఖానలో జిల్లా పోలీస్ శాఖ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌ను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంబించారు.ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ మాద్యక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్న వారిని సన్మార్గంలో నడిపించేందుకు జిల్లా ఎస్పి అఖిల్ మహజన్ ప్రత్యేక చొరవతో బస్తి దవాఖనాలో ఆపరేషన్ విముక్తి పేరుతో డి-ఆడిక్షన్ సెంటర్ శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు.ప్రతి రోజు ఉదయం,సాయంత్రం రెండు గంటల పాటు సైకాలజిస్ట్,సైక్రియాటిస్టులతో కౌన్సిలింగ్ నిర్వహించేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు అయిన వారు తర్వగా కోటుకునేలా అవసరమైన వసతి సౌకర్యాలు,ఆసుపత్రి ఖర్యులు వేచించేలా పోలీస్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి,మత్తు పదార్థాల బారిన పడకుండా రాష్ట్రంలో పకడ్బంది చర్యలు తీసుకోవాడం జరిగిందన్నారు. మాధద్రవ్యాల నిర్మూలన కోసం ఇతర రాష్ట్రలలో లేని విధంగా ప్రభుత్వం ఎంతో సాహోసోపేత నిర్ణయింతో ముందుకు సాగుతుందని,గంజాయి,డ్రగ్స్ మత్తు పదార్థాల నియంత్రణ అందరు సామాజిక బాద్యతగా భావించాలని అన్నారు.మాదక ద్రవ్యాల ప్రభావంతో యువత మత్తుకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.జిల్లాను గంజాయి రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగిన పౌరులై రేపటి భవిషత్తుకి పునాది అలాంటి పౌరులు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు.గంజయి మాధకద్రవ్యాల నిర్ముల‌నకు ప్రత్యేక చర్యలు తీసుకొవడంతో పాటు మ్యాధక ద్రవ్యాల వలన కలుగు అనార్థాల గురించి జిల్లాలో యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాడాం జరుగుతుందన్నారు. సైకలజిస్ట్,సైకియాట్రిస్ట్ డాక్టర్స్ తో కౌన్సిలింగ్ పాటుగా వైద్య సదుపాయాలు అందజేయడం జరుగుతుందన్నారు.డి-ఆడిక్షన్ సెంటర్‌లో కౌన్సిలింగ్ కోరకు పేరు నమోదు ఇతర సమాచారం కోసం మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి ఉదయ్ రెడ్డి, ఇంచార్జి డిఎంహెచ్‌వో రజిత,చికొటి సంతోష్,ఆసుపత్రి సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్,డాక్టర్ సతీష్ పూర్ణచందర్, సిఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అధికారులు ప్రజావాణికి తప్పనిసరిగా హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా అధికారులు ప్రజావాణికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష అన్నారు.సోమవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి పలు సమస్యలపై ధరఖాస్తుదారులు నుండి ఆర్జీలను స్వీకరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని,ద్వితీయ శ్రేణి అధికారులు,సిబ్బందిని హాజరవుతున్నట్లు గమనించడం జరిగిందని, ఇకముందు జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని హాజరు కావాలని ఆదేశించారు.భూ సమస్యలు,వ్యక్తిగత సమస్యలు,గృహలక్ష్మి రెండు పడకల గదుల ఇండ్లు కేటాయింపు,ఫించన్లు మంజూరు,తదితర అంశాలపై (46) ధరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు.రాష్ట్రస్థాయిలో జరిగే ప్రజావాణిలో జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు ఐదు విడుతల్లో 90 ఆర్జీలు రావడం జరిగాయని తెలిపారు.ఇందులో 58 ఆర్జీలకు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి జవాబు సమర్పించడం జరిగిందని,మిగితావి పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.ఆయా ఆర్జీలకు సంబంధించిన క్లుప్తంగా వివరణలు ధరఖాస్తు దారునికి పంపుతూ కలెక్టరేట్ కార్యాలయానికి ప్రతిని పంపించాలని కలెక్టర్ తెలిపారు.రాష్ట్రస్థాయి ఆర్జీలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని ఆర్జీలపై తీసుకున్న చర్యలు ఆ రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు.ప్రజావాణి అనంతరం సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మామిడి,పసుపు,నువ్వుల పంటల సాగు ఎక్కువగా ఉన్నందున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ల స్థాపనకు ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయాలని వ్యవసాయం,ఉద్యానవనం,పరిశ్రమల శాఖల అధికారులను ఆదేశించారు.జిల్లాలో పండిస్తున్న మామిడి రైతులకు అవగాహన కల్పించి బ్రాండెడ్ మామిడి ఇతర ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.జిల్లాలోని రైతులకు అదనపు ఆదాయ మార్గాల క్రింద కూరగాయాల సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన అధికారులకు సూచించారు.రానున్న సమ్మక్క,సారలమ్మ జాతరకు జిల్లానుండి వెళ్లే భక్తులకు ఆర్టీసి బస్సులను నడిపించాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్,ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్,కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంత్‌రావు,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డీఓ సిహెచ్.మధుసూదన్‌తో కలిసి ప్రజల ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులటను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన

# చట్టప్రకారం పనులు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధిపథంలో చట్ట ప్రకారం పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల ఒకటి నుండి గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న దృష్ట్యా గ్రామాలను అభివృద్ధి చేయాలని,ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా పంచాయతీ రాజ్ చట్ట ప్రకారంగా నిర్వహించాలని అన్నారు.గ్రామాల్లో పారిశుద్ద్యం,మంచినీటి సరఫరా,పన్నుల వసూళ్లు,వివిధ పథకాల కింద చేపట్టే పనుల పరిశీలన చేయవలసి ఉంటుందని తెలిపారు.ఈనెల 7నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్ద్య డ్రైవ్‌ను నిర్వహించాలని తెలిపారు.బకాయిల చెల్లింపులు,పారిశుద్ద్యం,వీధి దీపాల విద్యుత్ బిల్లులు చెల్లింపులు,మల్టీపర్పస్ వర్కర్ల వేతనాల చెల్లింపులు,ట్రాక్టర్ల బ్యాంక్ వాయిదాల చెల్లింపులు చేయాలని తెలిపారు.అలాగే ఇంటి పన్నుల వసూళ్లు నిర్వహించాలని తెలిపారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను వచ్చే మార్చి 31లోగా పూర్తి చేయించాలని నాణ్యతలను పరిశీలించాలని తెలిపారు.సెగ్రిగేషన్ షెడ్స్ నిర్వహణ,విద్యుత్ దీపాల నిర్వహణ,ఇంటింటికి త్రాగునీరు వంటి ప్రధాన కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు.ప్రతి రెండు నెలలకు ఒకసారి,అవసరమైన సమయంలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు.అట్టి గ్రామ సభలకు ప్రజలను,గ్రామ పెద్దలను ఆహ్వానించాలని సూచించారు.రిజిస్టర్‌ల నిర్వహణ చట్ట ప్రకారం నిర్వహించాలని అన్నారు.వీధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పంచాయతీ రాజ్ చట్టం ప్రతి ఒక ప్రత్యేక అదికారి తెలిసి ఉండాలని అన్నారు.అంతకుముందు ఎంపిడివో సంతోష్ పవర్ పాయింట్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని,మిషన్ భగీరథ ఈఈ శేఖర్ త్రాగునీటి సరఫరాపై వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ది అధికారి నరేష్,ప్రత్యేక అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈవో రఘువరన్,తదితరులు పాల్గొన్నారు.

# రంగ నాయక సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని వినతి పత్రం అందజేత



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమీకి రంగ నాయక సాగర్ ఎడుమ కాలువ ద్వారా వస్తున్న నీటిని పరిసర గ్రామాలకు తొందరగా, చేరే విధంగా చర్యలు తీసుకోవాలని చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించచినట్లు రాము తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 256 ఆర్జీలు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 256 మంది నుండి అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజవాణి కార్యక్రమంలో 256 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 28, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు 5, పోలీస్ కమీషనర్ కార్యాలయానికి 11, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 21, కరీంనగర్ ఆర్డీఓ 7, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 16 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 189 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్‌డిఓ మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

